# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 95 | శుక్రవారం 4-04 -2025 | పేజీలు : 12 | వెల-6




## ఇచ్చిన మాట ప్రకారమే పేదలకు పట్టాభిషేకం

- పేదలకు ఉచితంగా శాశ్వత గృహ పట్టాలు
- గోవిందు అనే వ్యక్తి కుటుంబానికి స్వయంగా పట్టా అందించిన మంత్రి లోకేశ్
- ముఖ్యమైన హామీని నెరవేర్చడం సంతోషంగా ఉందని వెల్లడి
- మంగళగిరిని టీడీపీ కంచుకోటగా మార్చుతానని స్పష్టీకరణ 2లో

రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ఉండవల్లిలో దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు ఉచితంగా శాశ్వత గృహ పట్టాలను అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా, 15 సంవత్సరాలుగా కొండవాలు ప్రాంతంలో నివసిస్తున్న రాజమండ్రి గోవిందు కుటుంబానికి స్వయంగా వారి ఇంటికి వెళ్లి కొత్త బట్టలు పెట్టి శాశ్వత పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పేదలకు 'పట్టా'భిషేకం చేస్తున్నామని, ముఖ్యమైన హామీని నెరవేర్చడం సంతోషంగా ఉందన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో అటవీ, దేవాదాయ, రైల్వే, ఇరిగేషన్ భూముల్లో ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న ప్రజల కష్టాలను చూశానని, వారికి శాశ్వత పట్టాలు ఇవ్వాలని నిర?యించానని తెలిపారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు మూడు విడతలుగా శాశ్వత పట్టాలు ఇవ్వాలని నిర?యించామని, మొదటి విడతలో 150 గజాల్లోపు ఉంటున్న 3 వేల మందికి పట్టాలు ఇస్తున్నామని, రెండో విడతలో ఎండోమెంట్స్, రైల్వే భూముల్లో నివసించేవారికి, మూడో విడతలో మిగిలిన వారందరికీ పట్టాలు అందజేస్తామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.



## 2000 ఎకరాల్లో ప్రపంచస్థాయి ఎకో పార్క్!

- ప్రభుత్వ భూమి 400 ఎకరాల్లోనే కాకుండా హెచ్‌సీయూ 1600 ఎకరాల్నీ కలిపి ఏర్పాటు
- సింగపూర్ నైట్ సఫారీ, న్యూయార్క్ సెంట్రల్ పార్కుల తరహాలో వసతులు
- హైదరాబాద్‌కే తలమానికంగా నిర్మాణం 2లో
- భాగస్వాములతో సంప్రదింపులకు యోచన
- ముగ్గురు మంత్రులతో కమిటీ ఏర్పాటు

కంచ గచ్చిబౌలిలో ప్రపంచంలోనే అతి పెద్ద పర్యావరణ పార్కును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోందా!? అక్కడి 400 ఎకరాల్లోనే కాకుండా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విస్తరించిన 1600 ఎకరాలనూ కలిపి సింగపూర్‌లోని నైట్ సఫారీ, న్యూయార్క్‌లోని సెంట్రల్ పార్క్ తరహాలో 2000 ఎకరాల్లో అతి పెద్ద ఎకో పార్కును ఏర్పాటు చేయనుందా!? ఈ ప్రశ్నలకు 'ఔను' అనే జవాబిస్తున్నాయి ప్రభుత్వ వర్గాలు. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది. వివాదాన్ని పరిష్కరించి, భూముల విషయంలో ముందుకు వెళ్లేందుకు భాగస్వాములందరితో చర్చించడమే ధ్యేయంగా ముగ్గురు

## ఓపెన్ ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్‌ను ఏపీకి ఆహ్వానించిన సీఎం చంద్రబాబు

- భారత్ ఏఐకి త్వరగా అలవాటు పడిందన్న శామ్ ఆల్ట్‌మన్
- భారతీయుల క్రియేటివిటీపైనా ప్రశంసలు
- ఏపీలో ఏఐ అభివృద్ధికి గల అవకాశాలను అన్వేషించాలన్న చంద్రబాబు



2లో

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దిగ్గజ సంస్థ ఓపెన్ ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్‌ను అమరావతికి ఆహ్వానించారు. రాష్ట్రంలో ఏఐ ఆధారిత అభివ ృద్ధికి గల అవకాశాలను పరిశీలించాల్సిందిగా కోరారు. భారతదేశం ఏఐకి త్వరగా అలవాటుపడిందని, భారతీయుల స ృజనాత్మకత అదుతేమని ఆల్ట్‌మన్ చేసిన ట్వీట్ కు చంద్రబాబు స్పందించారు. ఈ మేరకు ఆయనను ఏపీకి ఆహ్వానించారు. ఏఐలో భారత్ దూసుకుపోతోందని శామ్ ఆల్ట్ మన్ చేసిన వ్యాఖ్యల పట్ల చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏఐ అభివ ృద్ధికి కేంద్రంగా మార్చేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. "మీరు చెప్పింది అక్షరాలా నిజం! భారతదేశం తన ప్రయాణాన్ని ఇప్పుడే ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్ ఏఐ ఆధారిత అభివ ృద్ధికి కేంద్రంగా మారడానికి సిద్ధంగా ఉంది. మీ తదుపరి భారత పర్యటనలో మిమ్మల్ని అమరావతికి ఆహ్వానించడం నాకు సంతోషంగా

## పరిటాల రవి హత్యలో జగన్ పాత్ర కూడా ఉంది



- మీడియా సమావేశం నిర్వహించిన టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత పరిటాల రవి హత్య కేసులో సీబీఐ జగన్ ను కూడా విచారించిందని వెల్లడి
- ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో ఫ్యాక్షన్ చిచ్చుపెట్టొద్దని హితవు 2లో

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఇవాళ మీడియా సమావేశం ఏర్పాటు చేసి సంచలన ఆరోపణలు చేశారు. తన భర్త పరిటాల రవి హత్యలో



## ప్రభుత్వ భూమి కబ్జా

- ప్రభుత్వ భూమిలో తవ్వకం పనులు
- దొడ్డనపూడిలో వైసీపీ నేత హవా
- చోద్యం చూస్తున్న అధికారులు 2లో



## తల్లీచెల్లి మోసం చేశారు

- దొంగ పత్రాలు సృష్టించి సరస్వతీ పవర్ షేర్లు బదిలీ చేసుకున్నారు
- వారిపై ప్రేమ, అభిమానం పోయాయి
- ఇప్పుడు గిఫ్ట్ ఇవ్వాలనుకోవడం లేదు
- ఎంవోయూ, గిఫ్ట్ డీడ్ రద్దు చేసుకున్నాను
- చెల్లి పట్ల తల్లి పక్షపాతం చూపిస్తోంది
- షేర్లు, బదిలీ పత్రాలు నా వద్దే ఉన్నాయి
- ఈడీ జప్తు చేసిన ఆస్తులపై స్టేటస్ కో ఉంది
- ఎన్సీఎల్టీలో జగన్ వాదనలు 2లో

సరస్వతీ పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ షేర్ల బదిలీ విషయంలో తన తల్లి వైఎస్ విజయలక్ష్మి, చెల్లి వైఎస్ షర్మిల మోసం చేశారని మాజీ సీఎం జగన్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. షేర్లు బదిలీ చేసుకోవడం కోసం

## నిందలు వేసి.. కుట్రలు

- ప్రవీణ్ మృతి నుంచి లబ్ధికి వైసీపీ ప్రయత్నం
- నాడు బాబాయ్‌పై గొడ్డలి వేటు, కోడి కత్తి డ్రామాలు
- ఎదుర్కోలేకపోయాం.. ఇప్పుడైనా గట్టిగా తిప్పికొట్టాలి
- సోషల్ మీడియా వినియోగంలోనూ చాలా వెనుకబడ్డాం
- మన పోస్టులను వాళ్లు వక్రీకరిస్తున్నారు.. వెంటనే స్పందించకుంటే జనం వాటినే నమ్మే ప్రమాదం 2లో
- 4 రెట్లు సంక్షేమం చేస్తున్నా చెప్పుకోలేకపోతున్నాం: సీఎం





## ఔట్ సోర్సింగ్

- 'ఆప్కాస్' పేరుతో జగన్ మాయలు
- ఎడాపెడా నియామకాలు
- టీటీడీలోనే నాలుగు వేల మంది ప్రక్షాళనపై కేబినెట్ భేటీలో చర్చ
- ఆప్కాసపై మంత్రివర్గ ఉపసంఘం 2లో
- విశాఖ ఉక్కుకు రాష్ట్రం చేయూత
- రూ.2,400 కోట్ల విద్యుత్ రాయితీ
- ఐఏఎస్ అధికారులు పల్లెబాట పట్టాలి
- 3 రోజులు గ్రామాల్లోనే ఉండాలి
- రుషికొండ భవనాలను సందర్శించండి
- ఏం చేద్దామో చెప్పండి.. సీఎం సూచన

నాడు అధికారంలోకి వచ్చీ రాగానే వైఎస్ జగన్ 'ఆప్కాస్' పేరుతో విచ్చలవిడిగా ఔట్ సోర్సింగ్ నియామకాలు చేపట్టారు. వారంతా ఇప్పటికీ కొనసాగుతున్నారు. దీనిపై కూటమి సర్కారు ద ృష్టి



## ఆగం జేసిన వాన

- హైదరాబాద్‌లో వడగండ్లు.. కుండపోత
- ప్రధాన రోడ్లు జలమయం.. ట్రాఫిక్ జాం
- పది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ
- ఏప్రిల్ 6వ తేదీ వరకు ఇదే పరిస్థితి ఉంటుందని వెల్లడి



నాగర్ కర్నూల్ జిల్లాలో విషాదం

### పిడుగుపాటుకు ఇద్దరు మహిళలు మృతి

- మరో ఇద్దరికి గాయాలు
- పల్లిచేనులో పని చేస్తుండగా ప్రమాదం

తెలంగాణ

కుండపోత వాన, వడగండ్లు, ఉరుములకు జనజీవనం అస్తవ్యస్తం అయ్యింది. హైదరాబాద్ లో కుండ పోత వర్షం కురిసింది. వడగండ్లతో కూడిన వర్షానికి జనజీవనం అతలాకుతలం అయ్యింది. మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో వర్షం ప్రారంభమైంది. నాగర్ కర్నూల్ జిల్లాలో పిడుగుపాటు కారణంగా ఇద్దరు మహిళలు మృతి చెందారు. మరో ఇద్దరు గాయపడ్డారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం!

ఎమ్మెల్యేలు ఫిరాయించినా ఉప ఎన్నికలు రావన్న సీఎం!



2లో

# ప్రభుత్వ భూమి కబ్జా

ప్రభుత్వం ఏదైనా అధికార, ఆర్థిక బలం ఉంటే అడ్డుకునేది ఎవరంటూ స్థానిక వైసీపీ నేత దర్జాగా ప్రభుత్వ భూమిని ఆక్రమించారు. చెరువు తవ్వకం చేపట్టినా అధికారులు పట్టించుకోవడం లేదని కాళ్ళ మండలం దొడ్డనపూడి గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం మారినా వైసీపీ నేత హవా కొనసాగుతోందని నాయకులు మండి పడుతున్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు సైతం చోద్యం చూస్తున్నారని, కబ్జా వ్యవహారం స్థానిక ఎమ్మెల్యే రఘురామక ృష?ంరాజు ద ృష్టికి తీసుకెళతామని గ్రామస్థులు చెబుతున్నారు.

**మూడేళ్లుగా కబ్జా ప్రయత్నాలు** దొడ్డనపూడిలో ఆర్ఎస్ నెం. 205/1ఏ లో సుమారు 90 సెంట్లు, 1బీలో సుమారు 50 సెంట్లు ప్రభుత్వ పోరంబోకు భూమి ఉంది. ఈ భూమిపై సరిహద్దు రైతు, వైసీపీ నేత కన్నువేశాడు. అప్పట్లో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ భూమి ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశాడు. రెవెన్యూ అధికారుల అండతో తన పొలాన్ని చెరువుగా మార్చుకునే సమయంలో ఈ భూమిని ఆక్రమించుకునే ప్రయత్నం చేశా డు. ఆ సమయంలో గ్రామస్థులు 'ఆంధ్రజ్యోతి' ద ృష్టికి తేవడంతో 2022 డిసెంబర్ 8న 'దర్జాగా.. కబ్జా' శీర్షికన ప్రచురితమైన కథనంతో అధికారులు కదిలారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో మండ ల స్థాయి అధికారులు కబ్జా ప్రాంతాన్ని పరిశీలించి తవ్వకం పనులు నిలిపివేశారు. అప్పటికే మూడుసార్లు చెరువు తవ్వకానికి ప్రయత్నించారని తెలియడంతో మరొకమారు తవ్వితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అప్పటి తహసీల్దార్ టిఏ క ృషా?రావు హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వ భూమిని కాపాడిన 'ఆంధ్రజ్యోతి'కి అప్పట్లో గ్రామస్థులు క ృతజ్ఞతలు తెలిపారు.

**మరోసారి ఆక్రమణ యత్నం!** దాదాపు రెండున్నరేళ్లపాటు ఖాళీగా ఉన్న భూమిపై మరోసారి వైసీపీ నేత ఆక్రమణఛ రంగం సిద్ధం చేశారు. స్థానిక అధికారులను ప్రసన్నం చేసుకుని పది రోజులుగా గట్లను ఎత్తు చేసుకునే పనిలో ఉన్నారు. రోడ్డున వెళ్లేవారికి పనులు కనిపించకుండా, ఎవరూ తన గట్టుకు రాకుండా ఒక గేటు ఏర్పాటు చేసి తాళం కూడా వేశాడు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ, పంచాయతీ అధికారులు అటువైపు కూడా చూడడం లేదని గ్రామస్థులు మళ్లీ 'ఆంధ్రజ్యోతి' ద ృష్టికి తీసుకువచ్చారు. రెవెన్యూ అధికారులను వివరణ కోరడంతో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకిరణ్, స్థానిక వీఆర్వో చిట్టిబాబు ఆక్రమణ భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి పనులు నిలిపివేశారు. మూడు నుంచి నాలుగు అడుగుల ఎత్తులో గట్టు వేసినట్లు గుర్తించినట్లు తెలిపారు. భూమిని గతంలోనే తాము కొనుగోలు చేశామని, దానికి సంబంధించిన పత్రాలు కూడా ఉన్నాయని సదరు నేత తెలపడంతో తహసీల్దార్‌కు చూపాలని అధికారులు తెలిపారు. ఇదే భూమిని గతంలో తవ్వుతుండగా ప్రభుత్వ భూమి అంటూ రెవెన్యూ అధికారులు మూడుసార్లు నిలుపుదల చేయడం గమనార్హం. ఆన్‌లైన్ అడంగళ్‌లో ప్రభుత్వ పోరంబోకుగా ఉందని, దీనికి పట్టా ఎలా ఇచ్చారు..? అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో చెత్త వేసుకోవడానికి డంపింగ్ యార్డ్ లేదని, ఇలాంటి ప్రభుత్వ భూములను గ్రామ అవసరాలకు వినియోగించుకుంటే బాగుంటుందని కొంత మంది గ్రామస్థులు కోరుతున్నారు.

**జాలిపూడి డ్రెయిన్‌పై ఆక్రమణలు!** ఏలూరులోని జాలిపూడి డ్రెయిన్‌పై ఆక్రమణల పర్వం కొనసాగుతోంది. ఈ డ్రెయిన్ ద్వారా చాటపర్రు, జాలిపూడి, కాట్లంపూడి తదితర ప్రాంతాలకు సాగునీరు అందుతుంది. కొన్నేళ్లుగా డ్రెయిన్‌పై ఆక్రమణలు యథేఛగా సాగుతున్నా అధికారులు పట్టించుకోవ డం లేదు. ఎవరికి అనువుగా వారు ఆక్రమించి నిర్మాణాలు సాగిస్తున్నారు. వాహనాలు వెళ్లేవిధంగా చిన్న వంతెనలను సైతం నిర్మాణాలు చేపట్టినా అధికారులు చోద్యం చూస్తున్నారు. జాలి పూడి డ్రెయిన్ సుమారు నాలుగు కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. అడుగడుగునా చెత్తాచెదారం పేరుకుపోయి రబీ, ఖరీఫ్ సీజన్‌లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తూడు, చెత్తాచెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించాలని, ఆక్రమణలను నిలువరించాలని రైతు సంఘాల నాయకులు ఆందోళన చేసినా ఫలితం లేదు. ఆక్రమణలపై అధికారులు స్పందించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ఔట్ సోర్సింగ్

సారించింది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాల కోసం వైసీపీ హయాంలో ఏర్పాటు చేసిన ఆప్కాస‌పై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని కేబినెట్‌లో నిర?యించింది. గురువారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. వైసీపీ హయాంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించారని, అవసరం లేని చోట్ల కూడా అధిక సంఖ్యలో ఉద్యోగులను తీసుకున్నారని మంత్రులు అన్నారు. ఒక్క తిరుమల తిరుపతి దేవస్థానాల్లో(టీటీడీ)నే సుమారు 4 వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారని, ఈ స్థాయిలో అవసరమా అన్న అంశంపై ద ృష్టి సారించాలని సీఎం సూచించారు. టీటీడీకి ఆదాయం ఉంది కాబట్టి అంతమంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు చెల్లించగలుగుతోందని.. కానీ ప్రభుత్వ శాఖల్లో అలాంటి పరిస్థితి ఉండదని వ్యాఖ్యానించారు. దీంతో ఆప్కాసను కొనసాగించాలా.. ప్రక్షాళన చేయాలా.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమర్థ వినియోగంపై అధ్యయనానికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిశ్చయించారు. రుషికొండ భవనాలపైనా చర్చ జరిగింది. వాటిని ఏం చేద్దామని మంత్రులను సీఎం ప్రశ్నించారు. వీలైతే ఒకసారి సందర్శించాలని,

ప్రత్యక్షంగా చూస్తే వాటినెలా ఉపయోగించుకోవాలో అవగాహన వస్తుందని, ఆ మేరకు సూచనలు తెలియజేయాలని కోరారుప్రజాభిప్రాయం తెలుసుకోవాలంటే ప్రజాప్రతినిధులతోపాటు ఐఏఎస్ అధికారులూ క్షేత్ర స్థాయికి వెళ్లాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఐఏఎస్ అధికారులతోపాటు జిల్లాస్థాయి అధికారులు సుమారు 2 వేల మంది ఉంటారని, వీరు క్షేత్రస్థాయిలో తిరిగితే ప్రభుత్వ పనితీరుపై మరింత మెరుగైన సమాచారం తెలుసుకోవచ్చని, గ్రామ స్థాయిలో నెలకొన్న సమస్యలపై ద ృష్టి సారించి ఓ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసేందుకు అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. ప్రతి అధికారీ ఓ గ్రామాన్ని ఎంపిక చేసుకుని అక్కడ మూడు పగళ్లు.. రెండు రాత్రిళ్లు గ్రామస్థులతో గడపాలన్నారు. ఈ కార్యక్రమానికి స్వర? గ్రామం, పల్లె నిద్ర, పల్లె వెలుగు తరహాలో మంచి పేరు నిర?యించాలని సూచించారు.

**విశాఖ ఉక్కుకు పూర్తి సహకారం..** విశాఖ ఉక్కు కర్మాగారంపై కేబినెట్‌లో చర్చ జరిగింది. దానిని నిలబెట్టేందుకు అన్ని మార్గాల్లో సాయం అందించాలని, అందులో భాగంగా రూ.2,400 కోట్ల విద్యుత్ రాయితీ అందించాలని నిర?యించారు. తద్వారా రెండేళ్లు దానికి విద్యుత్ చార్జీల భారం నుంచి ఉపశమనం లభిస్తుందని కేబినెట్ అభిప్రాయపడింది.

ప్రస్తుతం నెలకు రూ.100 కోట్ల వరకు విద్యుత్ బిల్లుల భారాన్ని ప్లాంటు భరిస్తోంది. రాష్ట్రంలో మరిన్ని పోర్టుల ఏర్పాటుకు అవకాశం ఉందని సీఎం అన్నారు. పొరుగున ఉన్న తెలంగాణ రాష్ట్రం కూడా పోర్టుల కోసం మనపైనే ఆధారపడుతోందని చెప్పారు. ఇదే సమయంలో జలరవాణాపై మరింత ద ృష్టి పెట్టాలని, తద్వారా రవాణా ఖర్చు భారీగా తగ్గుతుందన్నారు

# బిజెపి ములుగు జిల్లా నాయకుల సమావేశం

ములుగు జిల్లా బ్యూరో,: ఏప్రిల్ 4 పల్లె వెలుగు

గురువారం భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం గారి అధ్యక్షతన జిల్లా పాదాధికారుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేన్నంపల్లి పాపన్న గారు మాట్లాడుతూ గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నేత ృత్వంలో మూడవసారి ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం దేశ రాజకీయాల్లో అభివ ృద్ధిలో పరివర్తన కొత్త శకానికి నాంది పలుకుతుంది అని అన్నారు . వక్స్ బోర్డు సవరణ బిల్లుతో జీరో టాక్స్ పరిమితిని 12 లక్షల వార్షిక ఆదాయం వరకు పెంచడం ద్వారా పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కల్పించడం వంటివి దేశ రాజకీయ, సామాజిక సమీకరణాలను మార్చే శక్తివంతమైన చర్యలు అని అన్నారు. ఏప్రిల్ 6న బిజెపి ఆవిరావే దినోత్సవ సందరరేగా ప్రతి బూతు స్థాయిలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ చేయాలని అన్నారు .ప్రతి కార్యకర్త ఇంటిపై బిజెపి పార్టీ జెండా ఎగరవేయాలని సూచించారు .అదేవిధంగా భారతరత్న డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. రాజ్యాంగ పీఠికను సామూహికంగా పఠించాలని అన్నారు. శత జయంతి ఉత్సవాలలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీ వివిధ దశల్లో అవమానించిన తీరు మరియు బిజెపి ఇచ్చిన గౌరవం గురించి చర్చించాలి అని అన్నారు. రాజ్యాంగ నిబంధనలకు కాంగ్రెస్ తూట్లు పొడిచిన తీరును రాజ్యాంగం పట్ల బీజేపీకి ఉన్న గౌరవాన్ని వివరించాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో విజయ డంక మ్రోగించే విధంగా గ్రామాలలో సర్పంచులు వార్డ్ నెంబర్లు ఎంపీటీసీ జడ్పీటీసీలు గెలిచే విధంగా ప్రణాళికను ఏర్పరచుకొని బిజెపి దేశ ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలను మరియు దేశ అభివ ృద్ధి ప్రగతిని సాధిస్తున్న విషయాలపై ప్రజలకు అవగాహన చెప్పి భారతీయ జనతా పార్టీకి ఓటు వేసే విధంగా చేయాలని అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి 11 సంవత్సరాల కాలం పాటు పనిచేస్తున్న మోడీ ఘనవిజయాలను ప్రజలకు అవగాహన చేయాలి అని అన్నారు .ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి అజ్మీర క ృష?వేణి నాయక్ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ భూక్య జోహార్ లాల్ ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ ఎస్టి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి స్వరూప ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు అసెంబ్లీ కన్వీనర్ జాడి వెంకటేష్ జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్




రెడ్డి జినుకల క ృష?కరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి భర్త పురం నరేష్ జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్ జిల్లా నాయకులు భూక్య రాజు నాయక్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ గిరిజన మూర్చ రాష్ట్ర కౌన్సిల్ మూధనవినాయక్ జిల్లా నాయకులు మల్లెల రాంబాబు మండల లవన్ కుమార్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి వావిలాల జనార్ధన్ ములుగు మండలాధ్యక్షుడు రాయించు నాగరాజు గోవిందరావుపేట మండల అధ్యక్షులు మార్క సతీష్ తాడ్వాయి మండల అధ్యక్షులు తాడేపల్లి లక్ష్మణ్ ఎటునాగారం మండల అధ్యక్షులు వినుకొండ చక్రవర్తి కన్నాయి గూడెం మండల అధ్యక్షులు దుర్గం సమ్మక్క మంగపేట మండలం అధ్యక్షులు రావుల జానకిరామ్ గంగారం మండల అధ్యక్షులు నరేందర్, గాదం కుమార్ అజ్మీర కిషోర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చిన మాట ప్రకారమే పేదలకు 'పట్టా'భిషేకం

2019 ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ, మంగళగిరి ప్రజల మనస్సు గెలుచుకోవడానికి గత ఐదేళ్లుగా తన సొంత నిధులతో 26 సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించినట్లు లోకేశ్ తెలిపారు. ఉచిత తాగునీటి ట్యాంకర్లు, గ్రావెల్ రోడ్ల నిర్మాణం, కరోనా సమయంలో ఆక్సిజన్, టెలీ మెడిసిన్ సేవలు, ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథాలు, యువత కోసం క్రీడా పోటీలు వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రజలు తనపై నమ్మకంతో 91 వేల భారీ మెజారిటీతో గెలిపించారని, ఇది తన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. మంగళగిరిలో 50 అభివ ృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, స్వఛ్ఛమంగళగిరి కార్యక్రమం ద్వారా పార్కులు, రైతు బజార్లు అభివ ృద్ధి చేస్తున్నామని లోకేశ్ తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పైప్ లైన్ ద్వారా గ్యాస్ వంటి ప్రాజెక్టులు సిద్ధమ వుతున్నాయని, శ్మశాన వాటికలు అభివ ృద్ధి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. త్వరలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని, చేనేతలకు కామన్ ఫెసిలిటీ సెంటర్, స్వర?కారులకు జెమ్స్ అండ్ జ్యువెలరీ పార్కు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మంగళగిరిని తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మారుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు

## 2000 ఎకరాల్లో ప్రపంచస్థాయి ఎకో పార్క్!

మంత్రుల బ ృందాన్ని ఏర్పాటు చేయాలని నిర?యించింది. ఇందులో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉంటారు. హెచ్‌సీయూ ఎగ్జిక్యూటివ్ కమిటీ, ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ, విద్యార్థి సంఘాల ప్రతినిధులు సహా భాగస్వాములందరితోనూ సంప్రదింపులు జరపనుంది. కమిటీని నియమించనున్న విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. అయితే, హెచ్‌సీయూ భూములు హైదరాబాద్‌కు అతి పెద్ద 'లంగ్ స్పేస్'గా ఉన్నాయని పర్యావరణవేత్తలు సహా పలువురు ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిని అలాగే ఉంచాలనీ వారు సూచించారు. ఈ నేపథ్యంలోనే, దానిని లంగ్ స్పేస్‌గా కొనసాగించడానికి అక్కడి 2000 ఎకరాల్లోనూ ఎకో పార్కును ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇందుకు సింగపూర్‌లోని నైట్ సఫారీ, న్యూయార్క్‌లోని సెంట్రల్ పార్కు తరహాలో ప్రపంచంలో ఉన్న పర్యాటక ఆకర్షణలపై అధ్యయనం చేయించాలని భావిస్తోంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అంగీకరిస్తే.. ప్రభుత్వ భూమి 400 ఎకరాల్లోనే కాకుండా వర్సిటీకి చెందిన 1600 ఎకరాలనూ కలిపి 2000 ఎకరాల్లో ప్రపంచస్థాయి హైదరాబాద్‌కే తలమానికంగా తీర్చిదిద్దాలని భావిస్తోంది. హెచ్‌సీయూకు ఫోర్త్ సిటీలో స్థలాన్ని ఇవ్వడమే కాకుండా భవనాలు, ఇతర మౌలిక సదుపాయాలను కూడా కల్పించాలని భావిస్తోంది. ఈ అంశాలన్నిటిపై భాగస్వాములతో మంత్రుల కమిటీ సంప్రదింపులు జరపనున్నట్లు తెలుస్తోంది

## ఓపెన్ ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్‌ను ఏపీకి ఆహ్వానించిన సీఎం చంద్రబాబు

ఉంది. భవిష్యత్తును రూపొందించడంలో మా విజన్‌ను మీతో పంచుకుంటాను" అని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రం ఏఐతో పాటు క్వాంటం టెక్నాలజీలో కూడా ముందంజలో ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సందరరేగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతిక రంగంలో పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉందని, ఓపెన్ ఏఐతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉందని తెలిపారు.

## తల్లీచెల్లి మోసం చేశారు

తప్పుడు తేదీలతో దొంగ పత్రాలు స ృష్టించారన్నారు. తమకు తెలియకుండానే తమ పేరిట ఉన్న 51 శాతం వాటాను బదిలీ చేసుకున్నారని, ఈ బదిలీని రద్దుచేసి తమ వాటా తమకే ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ జగన్, భారతి, వారి కంపెనీ క్లాసిక్ రియాల్టీ హైదరాబాద్‌లోని నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్సీఎల్టీ)లో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. గురువారం ఈ పిటిషన్‌పై రాజీవ్ భరద్వాజ్, సంజయ్ పూరితో కూడిన బెంచ్ విచారణ చేపట్టింది. జగన్, భారతి, క్లాసిక్ రియాల్టీ తరఫున సీనియర్ న్యాయవాది, వైసీపీ రాజ్యసభ ఎంపీ ఎస్ నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. 'మా మధ్య సంబంధాలు బాగున్నప్పుడు ప్రేమ, అభిమానంతో సరస్వతీ పవర్‌లో షేర్లు బహుమతిగా ఇచ్చేందుకు ఎంవోయూ జరిగింది. సదరు ఎంవోయూ షరతులతో కూడిన ఒక ఒప్పందం. అక్రమాస్తులకు సంబంధించి సీబీఐ, ఈడీ కేసుల్లో భాగంగా ఈడీ ఆస్తులను అటాచ్ చేసింది. సదరు అటాచ్‌మెంట్లపై హైకోర్టు స్టేటస్ కో (యథాతథ స్థితి) విధించింది. సదరు ఆస్తులన్నీ విడుదలయిన తర్వాత షేర్లు గిఫ్ట్‌గా ఇస్తానని ఒప్పందం చేసుకున్న మాట వాస్తవం.

## పరిటాల రవి హత్యలో జగన్ పాత్ర కూడా ఉంది

జగన్ పాత్ర కూడా ఉందని అన్నారు. పరిటాల రవి హత్య కేసులో సీబీఐ జగన్ ను కూడా విచారించిందని గుర్తు చేశారు. ఇవాళ టీవీ బాంబు గురించి మాట్లాడుతున్న వారు కారు బాంబు గురించి కూడా మాట్లాడాలని వ్యాఖ్యానించారు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో 45 మందిని హత్యకు గురయ్యారని ఆరోపించారు. రాప్తాడులో తోపుదుర్తి సోదరులు ముఠా కక్షలను రెచ్చగొడుతున్నారని సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓబుల్ రెడ్డి, మద్దెలచెరువు సూరి కుటుంబాలను ఫ్యాక్షనిజంలోకి లాగుతున్నారని విమర్శించారు. "తోపుదుర్తి సోదరుల మాటలు నమ్మి ఈ కుట్రలో భాగస్వామ్యం కావొద్దని కనుముక్కల ఉమ, గంగుల భానుమతికి విజ్ఞప్తి చేస్తున్నా... ఇప్పటికే మన మూడు కుటుంబాలు ఫ్యాక్షన్ కారణంగా చాలా నష్టపోయాయి. మనం కోలుకోవడానికి చాలా సమయం పట్టింది... ఇప్పుడు మళ్లీ తోపుదుర్తి సోదరులు ఫ్యాక్షన్ ఉచ్చులోకి లాగడానికి ప్రయత్నిస్తున్నారు. తోపుదుర్తి సోదరులు ఏం చెప్పినా జగన్ నమ్మేస్తున్నారు... ఐదేళ్లు సీఎంగా పనిచేసిన మీరు నిజానిజాలు తెలుసుకోరా? జగన్ శుక్రవారం నాడు పాపిరెడ్డిపల్లి గ్రామానికి వస్తానంటున్నారు... ఆయనకు శుక్రవారం కలిసొచ్చిందేమో! వచ్చేటప్పుడు జగన్ తన సూట్ కేసులో కాస్త దుస్తులు ఎక్కువగా తెచ్చుకుంటే బాగుంటుంది... లింగమయ్య కుటుంబాన్నే కాదు, మీ పార్టీ వల్ల నష్టపోయిన వారి కుటుంబాలను కూడా పరామర్శించాలి కదా! ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో ఫ్యాక్షన్ చిచ్చు పెట్టవద్దని జగన్ కు స్పష్టం చేస్తున్నా" అంటూ పరిటాల సునీత పేర్కొన్నారు.

## నిందలు వేసి.. కుట్రలు

పాస్టర్ ప్రవీణ్ మ ృతి వ్యవహారంలో ప్రభుత్వాన్ని దోషిగా చూపే ప్రయత్నాలు జరుగుతున్నాయని కేబినెట్ సమావేశంలో పలువురు మంత్రులు అన్నారు. సీఎం చంద్రబాబు స్పందిస్తూ.. ప్రభుత్వంపై నిందలు వేసి.. అప్రతిష' పాల్జేసే కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. 'గతంలో బాబాయ్ గొడ్డలి పోటు, కోడికత్తి డ్రామాల విషయంలో మనపై వైసీపీ పూర్తి అవాస్తవాలతో తప్పుడు ఆరోపణలు చేసింది. మనం ఎలాంటి తప్పూ చేయకున్నా వాటిని సమర్థంగా ఎదుర్కోవడంలో విఫలమయ్యాం. పాస్టర్ ప్రవీణ్ ఉదంతంతో లబ్ధి పొందేందుకు, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చేందుకు వైసీపీ ప్రయత్నిస్తోంది. దీనిని సమర్థంగా తిప్పికొట్టాలి' అని ఆదేశించారు. ప్రవీణ్ మ ృతి కేసును సాంకేతిక ఆధారాలతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని, సీసీ ఫుటేజీలు కీలకంగా మారాయని వ్యాఖ్యానించారు. సోషల్ మీడియా సమర్థ వినియోగంలో కూడా చాలా వెనుకబడి ఉన్నామని చెప్పారు. 'మనం మంచి ఉద్దేశంతో పెట్టే పోస్టులనూ వక్రీకరించి చెడు సందేశాలను వ్యాప్తి చేస్తున్నారు. ఇలాంటి అంశాలపై వెంటనే స్పందించకుంటే.. వక్రీకరించిన వాటినే ప్రజలు నిజమని నమ్ముతారు. మంత్రులందరూ అప్రమత్తంగా ఉండి మరింత సమర్థంగా సామాజిక మాధ్యమాలను వినియోగించుకోవడంపై ద ృష్టి పెట్టాలి' అని సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంతో పోల్చిచూసినా నాలుగు రెట్లు ఎక్కువ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నామని, కానీ ఆ స్థాయిలో ప్రచారం చేసుకోలేకపోతున్నామని పెదవివిరిచారు. చేస్తున్న మంచిని జనంలోకి తీసుకెళ్లడంలో వెనుకబడుతున్నామన్నారు. మన పథకాలను విస్త ృతంగా ప్రచారం చేయాలని.. దీనికి సామాజిక మాధ్యమాలనూ వాడుకోవాలని సూచించారు.





# తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవాలు

## ప్రభుత్వం ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాలు జరపడం సంతోషకరం

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 4 (నంది పత్రిక )

ములుగుజిల్లాలో శ్రీదొడ్డి కొమరయ్య జయంతిని పురస్కరించుకొని సంక్షేమ భవనము వెనుకబడిన తరగతుల శాఖ అధ్వార్యంలో " శ్రీ దొడ్డి కొమరయ్య " జయంతిని ఘనంగా నిర్వహించినారు. ఈ సందరరేగా ములుగు జిల్లా వెనుకబడిన తరగతుల అభివ ృద్ధి అధికారి చిట్టిరెడ్డి రవీందర్



రెడ్డి ( డి బి సి డివో ) మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి భూమికోసం,భుక్తికోసం ,విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమరయ్య అమరాత్వమే ప్రధాన కారణం అని తెలంగాణ సాయుధ పోరాటానికి మహొన్నత ఉద్యమానికి ఆద్యుడు, తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. ఇంకను ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన వారు నరిగె రాజ్ కుమార్ ములుగు జిల్లా కురుమ సంఘ అద్యక్షుడు, యార మల్లయ్య ములుగు జిల్లా కురుమ సంఘ ఉప అద్యక్షుడు, కోరే రాజబాబు గ్రామ అద్యక్షుడు మరియు జిల్లా షెడుల్డ్ కులాల అభివ ృద్ధి అధికారి లక్షణ్ నాయక్ గారు మరియు బిసి వెలొరే శాఖా ఉద్యోగులు సరిత,మానస , రేణుక, సాడలు, ప్రతాప్, కుమారస్వామి నాలుగవ తరగతుల ఉద్యోగులు , విలేకరులు పాల్గొన్నారు.

## తిండిలో తేడా వద్దనే సన్న బియ్యం పంపిణీ.

### మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క.





ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 4 పల్లె వెలుగు

ధనికుడు పేదవాడు ఒకే రకమైన బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాలలో కలెక్టర్ దివాకర్ టిఎస్, గ్రంధాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన పేదలు అనేక ఇబ్బందులు గురయ్యారని, పేదల ఇబ్బందులను ద ృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ నిర?యం తీసుకున్నదని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు సరిపడా సన్న వదలను రైతులు పండించారని, రైతులు పండించిన సన్న వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లించి తిరిగి పేద ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 2013 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆహార భద్రత చట్టం తెచ్చి ప్రతి ఒక్కరికి ఉచితంగా బియ్యం ఇవ్వాలని నిర?యించడంతో రాష్ట్రంలో కేంద్రం లో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, అదే తరహాలో పనికి ఆహార పథకం ప్రవేశపెట్టిందని అన్నారు. భూమిలేని నిరుపేద కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలను అందించాలని నిర?యం చేసి మొదటి దఫాగా 6 వేలు ఇప్పటికే అందించడం జరిగిందని రానున్న రోజులలో మరో ఆరువేల రూపాయలు అందిస్తామని అన్నారు. కూలి పనికి వెళ్తున్న కూలీలు తమ పేర్లను తప్పక నమోదు చేసుకోవాలని సూచించారు.

మహిళా సంఘాల లోని మహిళలు పలు వ్యాపారాలు చేసుకోవడానికి ఇప్పటికే జిల్లాలో 251 కోట్ల రూపాయలను అందించామని, 9 కోట్ల వడ్డీ రూపాలను వారి ఖాతాలో జమ చేశామని అన్నారు. రేషన్ కార్డు లేని నిరుపేదలకు రానున్న రోజులలో నూతన రేషన్ కార్డులను అందిస్తామని స్పష్టం చేశారు.

**కలెక్టర్ దివాకర్ టి.ఎస్.** తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడమే కాకుండా గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సైతం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన ప్రజలు తిండి తినలేకపోయారని, నేడు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం అర్షించదగ్గ విషయమని అన్నారు.

ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యాన్ని ప్రతి ఒక్కరు వాడకం చేసుకోవాలని, వాటిని అమ్ముకోకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ధనవంతుడు ఎలాంటి ఆహారం తీసుకుంటున్నారో అలాంటి ఆహారమే పేద ప్రజలకు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర?యం తీసుకున్నదని, ప్రభుత్వం అందిస్తున్న బియ్యంతో ఆహారం తీసుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.

**కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ** మంగపేట, కన్నాయిగూడెం ( గ్రామం చింతగూడెం) కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు, ఏటూర్ నాగారంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క. జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ డిఎం రాంపతి, తహసిల్దారులు రవీందర్ రెడ్డి, ఎం వేణుగోపాల్, ఎంపీడీవోలు రామక ృష?, రాజ్యలక్ష్మి, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రతిబింభరూపంలో పరమేశ్వరుడు.

**మంత్రాలయం ఏప్రిల్03పల్లె వెలుగు (ప్రతినిధి)** మిట్టమధ్యాహ్నం సూర్యుడు భూమిమీద ఉన్న మట్టి కుండలోని నీటిలో ప్రకాశిస్తున్నాడో, అలా ప్రతిబింబరూపంలో అలా పరమాత్మ ఈస ృష్టి యావత్తు నందు ప్రతిబింబ రూపంలో ప్రకాశిస్తున్నాడు. ఆయన అన్నిటి యందు సమముగా ఉన్నారు కాబట్టి ఈ స ృష్టి లోని ప్రాణి కోటి యావత్తు సమానమే. ఎవ్వరు ఎక్కువ కాదు, తక్కువ కాదు. ఈ అవగాహనే 'జ్ఞానం'. అంటే పరమాత్మ నీలో, నాలో, అందరిలో సమముగా తిష్ట వేసుకొని ఉన్నాడు. ఈజ్ఞానమును విషు?తత్వము అంటారు. ఈఅవగాహనకి ఒక రూపము కల్పించి, ఆరూపానికి అదే విషు?నామం జోడించి, ఆయనను వైకుంఠంలో ఉంచాం మనం. విశ్వవ్యాప్తి అయిన పరమాత్మ మనలో కూడా ఉన్నారు.దీనిని స్వరూపం అంటారు. ఈశ్వర స్వరూపమును ప్రేమించడం, ఆరాధించడం 'భక్తి' అంటారు. మనం, బాహ్యంగా ఆయనకు ఆరాధన చేస్తాము. ఈశ్వస్వరూప అనుసంధానం' భక్తి,'ఈశ్వరరూపమునకి శరణాగతి చేయడం "ఈశ్వర ప్రణీదానం", ఈస్వస్వరూపం పేరు"ఓం".(తస్య వాచక ప్రణవః అన్నారు).ఓంకార నాదానుసంధానమే సులభమైన ప్రార్థన. ప్రారంభములో "ఓం"ని నెమ్మదిగా ఉఛరేస్తు, దీరె నెమ్మది అయిన శ్వాసతో అను సంధానం చేస్తూ ఆ ఓంకారము తనంతట తానుగా మనకి వినబడే దశకు చేరుకోవడం ఈఓంకార నాదానుసంధాన గమ్యం! ఇది భక్తి! ఇక పరమాత్మ స ృష్టించిన యావత్తూ మన జీవన సౌకర్యం కోసమే.అంతే కాని అవి మనవి కావు. మనం శాశ్వతంగా వీటితో మార్పు లేకుండా ఉండలేం. ఈఅవగాహనే వైరాగ్యాము. మనకి రాగం పంచ భూతములతో ఏర్పడ్డ విషయములపై ఉంటుంది. ఆవిషయాలు శబ్దము, స్పర్శ, రూపము, రుచి, వాసన. పంచభూతములతో ఏర్పడిన రూపం పట్ల రాగము ఉంటుంది. రాగము ఉన్నచోట ద్వేషం కూడా ఉంటుంది.

ఈ రాగద్వేషాలని 'సూక్ష శరీరం' అంటాము.

ఈ సూక్ష శరీరం ఉన్నంత వరకు మనకి ముక్తి రాదు.

కాబట్టి వైరాగ్యం తప్పని సరి.

ఇదే కారణం మనకి ముక్తి రాకపోవడానికి, లేదా బంధం ఏర్పడటానికి! దీనికివిరుగుడు, ఈశ్వరశరణాగతి. ఇదండీ నిజమైన భక్తి, జ్ఞాన, శరణాగతి, వైరాగ్యములు

# ప్రత్యేక పూజలు నిర్వహించి కిరీటలను సమర్పించిన కోట్ల దంపతులు.



**బేతంచెర్ల ఏప్రిల్ 3( పల్లె వెలుగు )** బేతంచెర్ల మండలం సంకలాపురం గ్రామంలోని శ్రీరామచంద్ర దేవాలయానికి కోట్ల దంపతులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మరియు డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ దేవతల కిరీటాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు,గ్రామ ప్రముఖులు,భక్తులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి,కిరీటాలను స్వామివారికి అర్పించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,దేవాలయ అభివ ృద్ధి కోసం తన పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. భక్తుల ఆకాంక్షలు నెరవేరేందుకు దేవతల అలంకారానికి కిరీటాలు సమర్పించడం తన అద ృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేవాలయ అభివ ృద్ధి పట్ల తన కర్తవ్యం గురించి మరియు కుల మతాలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.గ్రామస్తులు ఎమ్మెల్యేకి క ృతజ్ఞతలు తెలియజేశారు.



# భారత క్రీడా కేంద్రానికి ఎంపికైన నంద్యాల టైక్వాండో క్రీడాకారులు

**-ఎంపికైన పవన్ తేజ, జంషీద్ హుస్సేన్**

**-అభినందించిన డాక్టర్ రవి క ృష్ణ**

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 03. పల్లె వెలుగు ):**భారత క్రీడల శాఖ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో కర్నూల్ లో ఉన్న టైక్వాండో కేంద్రానికి ఫిబ్రవరిలో జరిగిన ఎంపిక పోటీలలో నంద్యాలకు చెందిన పవన్ తేజ, జంషీద్ హుస్సేన్ తైక్వాండో క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ ప్రత్యేక కేంద్ర ప్రభుత్వ క్రీడా హాస్టల్లో సాధారణ చదువు కొనసాగేలా చూస్తూ, తైక్వాండలో జాతీయ స్థాయి కోచ్ తో శిక్షణ ఇప్పించడం జరుగుతుంది. ఉచితంగా వసతి, భోజన ఏర్పాట్లతో పాటు క్రీడా పోటీలలో పాల్గొనడానికి తీసుకువెళ్లడం, అవసరమైన క్రీడా పరికరాలు సమకూర్చడం కేంద్రమే చేస్తుంది. ఈ ఇద్దరు క్రీడాకారులు తైక్వాండో మాస్టర్లు సుందర్ రాజు, మహబూబ్ భాష, ఉదయ్ కిరణ్ శిక్షణలో తరీదు పొందారు.ఈ సందరరేగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నంద్యాల క్రీడా సమాఖ్య కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు,కర్నూలు జిల్లా మాజీ ఒలింపిక్ సంఘం చైర్మన్ డాక్టర్.రవి క ృష? ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులకు జ్ఞాపికలు అందించి అభినందించారు. కోచ్ లను శాలువతో సత్కరించి అభినందించారు.ఈ సందరరేగా డాక్టర్ రవి క ృష? మాట్లాడుతూ నంద్యాల క్రీడాకారులు కేంద్ర క్రీడా పాఠశాలకు ఎంపిక కావడం గర్వకారణం అన్నారు.క్రీడాకారులు క్రమశిక్షణతో క్రీడా పాఠశాలలో నిరంతర సాధన ద్వారా క ృషి చేస్తే జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ కార్యదర్శి శిరిగిరి రమేష్, నంద్యాల జిల్లా పారా ఒలింపిక్ సంఘం కార్యదర్శి ఎంపి వి రమణయ్య, వెలుగోడు మాజీ జెడ్పిటిసి చింతమాని లాలిస్వామి, కోచ్ లు మహబూబ్ బాషా, ఉదయ్ కిరణ్, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు చంద్రమోహన్,ఇమ్మడి రామక ృష?డు, లెక్చరర్ సురేష్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సుంకయ్య తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారుల కూడలిలల్లో అండర్ ఫాస్ లు, క్రాసింగ్ లు ఏర్పాటు చేస్తూ, నల్లమల అరణ్యంలో జాతీయ రహదారి పనులు వేగవంతం చేయండి.

**కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కోరిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 02 . పల్లె వెలుగు ):**కర్నూలు నుండి రాజధాని అమరావతికి చేరుకునేందుకు కీలకమైన కర్నూలు – దోర్నాల 131 కిలోమీటర్ల దూరం 340 సి జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరణ చేసి పనులు జరుగుతున్నాయని, శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు నుంచి ప్రకాశం జిల్లా దోర్నాల మధ్యలోని నల్లమల అరణ్యం లో ఘాట్ రోడ్డు నిర్మాణం పనులు కూడా వేగవంతం చేయాలని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరిని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.గురువారం ఢిల్లీలోని జాతీయ రహదారుల కేంద్ర మంత్రి కార్యాలయంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి నంద్యాల జిల్లా లో నిర్మాణంలో ఉన్న, నిర్మాణం చేయాల్సిన జాతీయ రహదారుల వల్ల రైతులు, సమీప గ్రామాల ప్రజలకు ఎదుర్కొంటున్న సమస్యలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. నందికొట్కూరు, శ్రీశైలం నియోజకవర్గం మండలంలో 340 %జ% కర్నూలు – దోర్నాల హైవేల కూడలిలో ఉన్న అండర్‌పాస్‌లు, క్రాసింగ్‌లు నిర్మించాలని కేంద్ర మంత్రి ద ృష్టికి తెచ్చారు.

# సుగుణమ్మ ఆశయాలను సాధిస్తాం.



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 03. పల్లె వెలుగు ):**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు. పూర్వఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి. మహిళ ఉద్యమ నాయకురాలు కామ్రేడ్ ఎస్ సుగుణమ్మ ప్రథమ వర్ధంతి సందరరేగా స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల లేసి నివాళు ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న. ఏఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు. భూమిని.శ్రీనివాసులు డి. శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నంద్యాల పట్టణ కన్వీనర్ పి.సుశీలమ్మ ఏఐటియుసి నాయకులు. బాల వెంకటేశ్వర్లు. పుల్లయ్య అమీర్. సుబ్బయ్య. తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా పై నాయకులు మాట్లాడుతూ. ఉమ్మడి కర్నూలు జిల్లా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ సుగుణమ్మ అంగనవాడి వర్కర్ల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసిన ఘనత ఆమెకు దక్కుతుందని కొనియాడారు.జిల్లా విభజన అనంతరం నంద్యాల జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలుగా. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా. అంగనవాడి వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా. సుగుణమ్మ మహిళల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వ పోలీస్ అధికారులతో మమేకమై మహిళలకు అండగా నిలిచే నాయకురాలు కామ్రేడ్స్ సుగుణమ్మగారిని ఉద్యోగ నిర్వహణలోఉండగా ఆకస్మికంగా అనారోగ్యానికి గురై మరణించడం జరిగిందని ఆమె ఆశయాలు కొనసాగించేందుకు నేటితరం మహిళలు యువత ముందుకు కదలాలని పై నాయకులు పిలుపునిచ్చారు.

# నవోదయలో సీటు పొందిన విద్యార్థికి సన్మానం.



**కేసముద్రం, ఏప్రిల్ 03 పల్లె వెలుగు:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థి పోతరాజు వరుణ్ తేజ్ ఇటీవల ప్రకటించిన నవోదయ ఫలితాలలో 6వ తరగతిలో ప్రవేశం పొందాడు. గురువారం పాఠశాల ఆవరణలో వరుణ్ తేజ్ ని పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందరరేగా యాకాంతం గౌడ్ మాట్లాడుతూ నవోదయ విద్యాలయంలో వరసగా ఐదు సంవత్సరాలుగా సీట్లు సాధించి జిల్లాలోనే ఏకైక విద్యాసంస్థగా శ్రీవివేకవర్ధిని హైస్కూల్ నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, విద్యార్థి తల్లిదండ్రులు రమేష్, మౌనిక ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- డాక్టర్ కే లక్ష్మణ్ నాయక్**



**కొత్తపల్లి-పల్లె వెలుగు:** గ్రామాల్లో ఉన్న ప్రజలందరూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జోనల్ మలేరియా అధికారి డాక్టర్ కె.లక్ష్మణ్ నాయక్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన కొత్తపల్లి, గోకవరం, ఎర్రమఠం గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్యశాలలో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కొత్తపల్లి మండలం నల్లమల అడవులకు సమీపంలో ఉన్నందున ఇక్కడ పనిచేస్తున్న వైద్యాధికారులు సీజనల్ వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి అన్నారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధుల పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల నుంచి ప్రభుత్వ వైద్యశాలలకు వస్తున్న రోగులకు ఎప్పటికప్పుడు వైద్యం అందించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా చూసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది రోగుల పట్ల అంకితభావంతో వైద్య సేవలు అందించాలన్నారు. ఈ తనిఖీల్లో వైద్యాధికారులు జబ్బీర్, హకీమ్ రషీద్, దీపా నాగ వేణి, ఎం పి హెచ్ ఈ ఓ నిత్య పూజారయ్య వైద్య సిబ్బంది సత్యం రెడ్డి పలువురు వైద్య సిబ్బంది ఉన్నారు.

# ఆటోమొబైల్స్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 3** ప్రొద్దుటూరు లోని మైదుకూరు రోడ్డులో ముకుంద ఆటోమొబైల్స్ షాపును ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆటోమొబైల్స్ యజమాని మాట్లాడుతూ మా వద్ద అన్ని రకాల బైక్ స్పేర్ పార్ట్స్ నాణ్యమైన వస్తువులు అతి తక్కువ ధరలకు ప్రొద్దుటూరు ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. మావద్ద అన్ని పార్ట్స్ డైరెక్ట్ డీలర్స్ వద్ద నుండే డీలింగ్ చేస్తామని అందువల్ల నాణ్యత లోపాలు ఉండే అవకాశం తక్కువని తెలిపారు. ఈ కార్యక్రమంలో బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ,బద్వేలి శ్రీనివాసుల రెడ్డి, బచ్చుల ప్రతాప్,కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ నియంత్రణలో ఏపీ భేష్... ప్రశంసించిన 'నాకో'

**90వ దశకంలో అనేకమందిని బలిగొన్న ఎయిడ్స్ మహమ్మారి**

**అప్రమత్తమైన ప్రభుత్వాలు**

**క్రమంగా ప్రజల్లోనూ అవగాహన**

**తాజాగా ఎయిడ్స్ నియంత్రణపై నాకో నివేదికలో ఏపీకి ఏడో స్థానం**




90వ దశకంలో హెచ్ఐవీ-ఎయిడ్స్ మహమ్మారి కారణంగా పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. అనేక కుటుంబాలు సామాజికంగా పతనావస్థకు చేరుకున్నాయి. ప్రభుత్వాలు అప్రమత్తమై నివారణ చర్యలు తీసుకోవడం, ఎయిడ్స్ కు ఔషధాలు రావడం, ప్రజల్లో అవగాహన పెరగడం వంటి కారణాలతో ఈ ప్రాణాంతక వ్యాధి నెమ్మదించింది.

తాజాగా, ఎయిడ్స్ నియంత్రణలో ఏపీ మెరుగైన పనితీరు కనబర్చినట్టు కేంద్రం వెల్లడించింది. నాకో (నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్) నివేదికలో ఏపీ ఏడో స్థానంలో నిలిచింది. గతేడాది ఏప్రిల్-డిసెంబర్ మధ్య ఏపీ శాక్స్ (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ) మెరుగైన పనితీరు కనబర్చినట్టు నాకో వెల్లడించింది. ఎయిడ్స్ నియంత్రణలో ఏపీ క ృషి ప్రశంసనీయమని పేర్కొంది.

# కార్మిక హక్కుల సాధన కోసం పోరాడుదాం: శివ్వారపు శ్రీధర్



**కేసముద్రం, ఏప్రిల్ 03పల్లె వెలుగు :** కేసముద్రం మార్కెట్ యార్డ్, మిల్లులు మరియు ట్రేడింగ్ కంపెనీలో పనిచేసే దడువాయి, హమాలి, కూలీ, బండి హమాలి కార్మికుల పని కోల్పోతున్న ద ృష్ట్యా కార్మికుల హక్కుల రక్షణకై హమాలీ యూనియన్ పట్టణ అధ్యక్షులు మిట్టగడుపుల వెంకన్న అధ్యక్షతన గురువారం మార్కెట్ యార్డ్ ముందు రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ్వారపు శ్రీధర్ మాట్లాడుతూ కేసముద్రం మార్కెట్ యార్డు ప్రధానమంత్రి ఎక్సలెంట్ అవార్డు పొంది దేశంలోనే ఉన్నతమైన పేరు కలిగిన మార్కెట్ ను రక్షించుకుని కార్మికులు పని కోల్పోకుండా కాపాడుకునే బాధ్యత మన అందరి పైన ఉందని, రైతుల క్రయ విక్రయాలు మార్కెట్లోనే జరిగే విధంగా అధికారులు ప్రత్యేక చొరవతో మార్కెట్ ను కాపాడాలని డిమాండ్ చేశారు.

వేబ్రిడ్జ్ ల వద్ద కాంటాలు జరగడం మూలాన దడ్వాయికి, హమాలికి, కూలికి బండ్ల కార్మికులకు తీవ్రమైన నష్టం జరుగుతున్నదున కార్మికులు ఐక్యమై హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఇదే పద్ధతి కొనసాగితే కార్మికుల తరపున నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బట్టు నాగేశ్వరరావు, కొట్టం అంజయ్య, ఐ ఎఫ్ టి యు నాయకులు బట్టమేకల రాజు, బండి రాజు, దడువాయి యూనియన్ నాయకులు ఆంగోత్ మంగిలాలు, సింగిరెడ్డి క ృష?, నాగేంద్రబాబు, బేతి రాజు, మోటపోతుల శ్రీను, హమాలీ యూనియన్ నాయకులు బండి రాజు, ఎస్ కే జిలాని, అల్లం వెంకన్న, భూక్య బిచ్చ, ప్రవీణ్, సంజీవ, కాసు సూరయ్య, యాకయ్య, కూలి యూనియన్ నాయకులు సకినాల ఐలయ్య, రాధక్క, అంగోతు తార, సాంబ లక్ష్మి, నీల, ఏమి, జాటోత్ మంజుల, పిన్నోజు విజయ, బాదావత్ కవిత, బోడ తార, బులీ, బీహార్ కార్మికులు చందన్ కుమార్ యాదవ్, సోహన్ యాదవ్, జోగేంద్ర యాదవ్, కపిల్ యాదవ్, రాజేష్ యాదవ్, నందన్ కుమార్ యాదవ్, పప్పు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఉప్పలయ్య, పయ్యావుల అనిల్, సురేష్, స్వామి, బానోత్ నాగు, దండు ఎల్లమ్మ, జయమ్మ, రజిత, అందే నీల, సుమతి, సోనా, సరస్వతి, వెంకన్న, ఈరియా, తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే మన కర్తవ్యం.





## నిజమైన అర్హులకు పథకాలు అందేలా చూడాలి

### ఎంఎల్ఏ డా. భూక్య మురళీ నాయక్

కేసముద్రం, ఏప్రిల్ 03(పల్లె వెలుగు ): కేసముద్రం మండల ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షులతో గురువారం ఎమ్మెల్యే మురళి నాయక్, డిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి అధ్యక్షతన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ప్రతి గ్రామంలో నిజమైన అర్హులను ఎంపిక చేసి, ఇందిరమ్మ ఇల్లు పథకంలో ఉండేలాగా ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఎక్కడైనా నిర్లక్ష్యం చేసిన, పైసలు వసూలు చేసిన సహించేది లేదన్నారు. ప్రజలు ఖచ్చితమైన నమ్మకంతో ఓటు వేసి గెలిపించారని, ప్రజలకు న్యాయం జరిగేలా చూసే బాధ్యత మనపై ఉందన్నారు. న్యాయబద్ధంగా అభివ ృద్ధి, సంక్షేమం కోసమే పనిచేయాలని, మనం చేసే మంచి పైనే పార్టీ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని తెలిపారు. గడిచిన 15 నెలల కాలంలో జరిగిన అభివ ృద్ధి, రాబోయే రోజుల్లో చేపట్టబోయే అభివ ృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు క ృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, ప్రాంతీయ రవాణా అథారిటీ సభ్యులు రావుల మురళి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఎండీ అయూబ్ ఖాన్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, బండారు దయాకర్, మాజీ ఎంపీటీసీ బాలు, మాజీ ఉప సర్పంచ్ వెంకన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటరెడ్డి, నరేటి కొమురయ్య గౌడ్, బండి ప ృథ్వీ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిగ్రస్తుల గుర్తింపు పరీక్షలు

## వైద్యాధికారి ముఖేష్ :



శిరివెళ్ళ : పల్లె వెలుగు – స్థానిక ఆసుపత్రి నందు వైద్యాధికారి ముఖేష్ టీబీ రోగులను గుర్తించే పరీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ నిర్మూలనలో భాగంగా సై–టిబీ స్కిన్ టెస్ట్ టిబి వ్యాధి గుర్తించడానికి చేసే చర్మ పరీక్ష అని, ఈ పరీక్ష ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధిగ్రస్తులతో కలిసి ఉంటున్న వారికి ఉచితంగా చేస్తామని తెలిపారు. గుప్త టీబీ ఉన్న వ్యక్తులు అనారోగ్యంగా కనిపించరు మరియు టీబీ క్రిములను ఇతరులకు వ్యాప్తి చేయలేరని టీబీ లక్షణాలు కనిపించవని,చికిత్స లేకుంటే గుప్త టీబీ ఎప్పుడైనా క్రియాశీల టీబీ గా మారే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ టెస్ట్ చేసిన తర్వాత ఇంజక్షన్స్ సైట్ ను పెన్ను తో మార్కు చేస్తామని ఇంజెక్ట్ చేయబడిన చోట ఒక నిర్దిష్ట పరిమాణం లో గడ్డ ఉంటే పరీక్ష పాజిటివ్ అని నిర్ధారణ చేస్తారని తెలిపారు అంటే దీని అర్థం చర్మం లో టీబీ క్రిములు ఉండొచ్చని పరీక్ష తర్వాత బ్యాండేజ్ లు కట్టడం లోషన్ వేయడం, పరీక్ష చేసిన ప్రాంతాన్ని గోకటం చేయకూడదని తెలిపారు. సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పరీక్ష తర్వాత 48 నుండి గంటల నుండి 72 గంటల లోపు వ్యాధి నిర్ధారణ అవుతుందని తెలిపారు. టీబీ రోగులకు సన్నిహితంగా ఉండేవారు (కాంటాక్ట్స్) ఈ పరీక్షలను ఉపయోగించుకోవాలని తెలిపారు. టీబీ కేసులను గుర్తింపు వేగవంతం చేయటం టిబి ద్వారా సోకే మరణాలను తగ్గించడం కొత్త కేసులను నివారించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. హెచ్.ఎన్ సరస్వతి, సూపర్వైజర్ రవికుమార్ ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**పలు రైల్వే ప్రాజెక్టులపై కేంద్ర మంత్రితో చర్చించిన టి.జి భరత్**

**అభివృద్ధి చెందుతున్న ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ గురించి చర్చించిన టి.జి భరత్**



కర్నూలు పల్లె వెలుగు . .... కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష?వ్‌ను.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా కర్నూలు నుండి ముంబైకి మరియు కర్నూలు నుండి విజయవాడకు కొత్త రైలు సర్వీసులను ప్రవేశపెట్టాలని కేంద్ర మంత్రిని కోరినట్లు టి.జి భరత్ తెలిపారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినపుడు కర్నూలు రాజధానిగా ఉన్న విషయాన్ని గుర్తు చేస్తూ ఈ ప్రాంతాన్ని రైల్వే పరంగా అభివ ృద్ధి చేసేందుకు క ృషి చేయాలని విన్నవించారు. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్‌లో ఎన్నో పరిశ్రమలు రానున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు. భవిష్యత్తులో ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా ఓర్వకల్లు మారబోతుందన్నారు. ఈ ప్రాంతానికి దేశంలోని ప్రధాన నగరాలతో రైలు రాకపోకలు ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి అశ్విని వైష?వ్ సానుకూలంగా స్పందించినట్లు టి.జి భరత్ తెలిపారు. ఈ రైల్వే సౌకర్యాలపై తప్పకుండా పరిశీలిస్తామని ఆయన చెప్పారన్నారు.

# జూపాడుబంగ్లా ఏపీఓగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ .రేష్మ

జూపాడు బంగ్లా మార్చి 3 పల్లె వెలుగు జూపాడుబంగ్లా మండలం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారినిగా ఎస్. రేష్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న గౌరీ బాయ్ రుద్రవరం మండలానికి బదిలీ అయ్యారు. బనగానపల్లె మండలం నుంచి ఏపీవో ఎస్.రేష్మ జూపాడుబంగ్లా మండలానికి ఉన్నతధికారులు బదిలీ చేయడంతో ఆమె బాధ్యతలు స్వీకరించారు .మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించడంతో పాటు ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులు ఇస్తామని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బదిలీపై జూపాడు బంగ్లా మండలానికి కంప్యూటర్ ఆపరేటర్ ఉష బాధ్యత స్వీకరించారు. టెక్నికల్ అసిస్టెంట్లు కిరణ్ కుమార్, ఓబులమ్మ, కవిత, రాములమ్మ , ఈసీ మహబూబ్ మీరు బదిలీపై జూపాడుబంగ్లా మండలానికి నియమించడంతో వారు బాధ్యతలు చేపట్టారు.



# ప్రైవేటు ఆసుపత్రులు.. వివరాలను 10 రోజుల్లో పంపాలి

**ఏప్రిల్ 10 వరకు స్వచ్ఛ సర్వేక్షన్ ఫీడ్‌బ్యాక్ గడువు పొడిగింపు**

**నగరపాలక ప్రజారోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి వెల్లడి**



కర్నూలు పల్లె వెలుగు ......నగరంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో సంభవించిన జననాలు, మరణాల వివరాలను పది రోజుల్లోగా నగరపాలక సంస్థకు పంపాలని నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. వివరాలను పంపడంలో జాప్యం చేస్తే ఒక్కొక్క జననము, మరణము మీద రూ.2 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని, ఆ రుసుమును సంబంధిత ఆసుపత్రి యాజమాన్యమే భరించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ ఆ రుసుమును యాజమాన్యం ప్రజల నుండి వసూలు చేసినట్లు తమ ద ృష్టికి వస్తే, ఆ ఆసుపత్రి సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓలకు సిఫార్సు చేయడం జరుగుతుందని ప్రజారోగ్య అధికారి హెచ్చరించారు.

**స్వఛ్ సర్వేక్షన్ ఫీడ్‌బ్యాక్ ఏప్రిల్ 10 వరకు పొడిగింపు** దేశవ్యాప్తంగా నగరాల్లో, పట్టణాల్లో స్వఛతే పనులపై అభిప్రాయాలను సేకరించేందుకు చేపట్టిన స్వఛ్ సర్వేక్షన్ సిటిజన్ ఫీడ్ గడువును ఏప్రిల్ 10 వరకు కేంద్ర ప్రభుత్వం పొడిగించిందని ప్రజారోగ్య అధికారి తెలిపారు. ఇంకా ఫీడ్‌బ్యాక్ ఇవ్వని పౌరులు తక్షణమే ఈ లింకు %ఫ్ట్రజూం://ఎఎబతీఘఅ.శీతీస్త్ర/టవవసఘషవ% ద్వారా అభిప్రాయాలను తెలిపి, నగరాన్ని జాతీయస్థాయిలో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు సహకరించాలని ప్రజారోగ్య అధికారి కోరారు.

# ప్రకృతి వ్యవసాయంపై మండల స్థాయి సమావేశం..







పల్లె వెలుగు వెలుగోడు: మండలం స్థానిక ఐకెపి భవన్ నందు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రక ృతి వ్యవసాయంపై మండల స్థాయి సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. రైతులు ప్రస్తుత వ్యవసాయంలో అధిక రసాయనిక ఎరువులు మరియు పురుగుల మందులు వినియోగిస్తున్నారని తద్వారా ఆహార ధాన్యాలు కూరగాయలు మరియు భూమి విషపూరితం అవుతుందని మానవాళి ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రక ృతి వ్యవసాయం కొరకు ప్రత్యేక నిధులు కేటాయించిందని తద్వారా గ్రామాల్లో రైతులు ప్రక ృతి వ్యవసాయంపై ఆసక్తి చూపాలని రైతులను ఏఓ కోరారు. వెలుగోడు ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రక ృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలను తీసుకోవడం వలన ఆరోగ్యం పెంపొందించి నేల కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు. అలాగే ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయం నందు ప్రక ృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన ఏర్పాటు చేయగా వాటికి డిమాండ్ ఎక్కువగా ఉన్నదని వారు తెలిపారు. వెలుగోడు ఏపీఎం సుగుణ పాల్ మాట్లాడుతూ భూమిలేని నిరుపేద మహిళలు 365 రోజులు పెరటి తోటలు వేసుకోవాలని, గ్రామస్థాయిలో ఖరీఫ్ కార్యచరణ ప్రణాళిక తయారు చేయడానికి గ్రామసభలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం ఈశ్వరమ్మ మరియు గోవిందయ్య అను రైతులు ప్రక ృతి వ్యవసాయంలో పొందిన అధిక దిగుబడులు గురించి విజయగాథలు తెలిపారు. వారికి మండల స్థాయి అధికారులు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది మహబూబ్ బాషా నాగేంద్ర, రైతు సేవ కేంద్రం సిబ్బంది అర్పత్ అప్సర్ స్వర? కెవికె శాస్త్రవేత్త భార్గవ్, మహిళా సమైక్య అధ్యక్షులు శాంతా కుమారి నాగరత్నమ్మ మరియు వెలుగు వివోఏలు పాల్గొన్నారు.

# అంకుర్ భాస్కర మొక్కజొన్న పంట క్షేత్ర సందర్శన.



కేసముద్రం, ఏప్రిల్ 03 పల్లె వెలుగు గురువారం కల్వల గ్రామంలో మేకపోతుల మోహన్ రెడ్డి వేసిన అంకూర్ వారి భాస్కర రెండు ఎకరాల మొక్కజొన్న పంట క్షేత్ర సందర్శన గురువారం నిర్వహించగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతులు మంచి విత్తనాలను ఎన్నుకోవాలని తెలిపారు. భాస్కర్ అనే విత్తనము ఎత్తు పెరగదు, గాలికి, వర్షానికి అడ్డం పడదు. కంకి పొడవుగా ఉండి మంచి రంగు కలిగి మార్కెట్ లో అధిక ధర పలుకు తుందన్నారు. భాస్కర్ విత్తనంతో రైతులు ఎక్కువ లాభాలను అర్జించాలని సూచించారు. అంకూర్ సీడ్స్ ఏఎస్ఎం నాగేంద్రబాబు మాట్లాడుతూ భాస్కర్ విత్తనముతో రైతులకు మార్కెట్లో అధిక ధర పలుకుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ పంపిణీదారులు హనుమంతరావు, చీరాల జ్ఞానేశ్వర్, వక్కల శ్రీనివాస్, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్, డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు ఓలం రమేష్, డీలర్స్ కొయ్యగూరి యాకూబ్ రెడ్డి, రత్నం, ఓలం భద్రం, శ్రీనివాసరావు, సందీప్, శేఖర్, శివకుమార్, వెంకన్న, రాజు, శేఖర్, దినేష్, వేముల రవి, రావుల మురళి, కంపెనీ ప్రతినిధులు బానోతు మధు, గండి శ్రీనివాస్, మహమ్మద్ అజిత్, పాషా, రాజు, రైతులు మేకపోతుల రవీందర్, పూజారి సూరయ్య, పెద్దగాని రవి, శ్రీధర్, రాజు, గంగరాజు, కొంగ్రి శ్రీనివాస్, తోట నాగయ్య, వివిధ గ్రామాల 200 మంది రైతులు పాల్గొన్నారు.

# ఆహార భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీఠ కేశమల్ల కృష్ణ



వెల్దండ,ఏప్రిల్,04 పల్లె వెలుగు ప్రతి పేద కుటుంబం సన్నబియ్యం తినాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం వెల్దండ మండల్ పెద్దాపూర్ గ్రామంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల క ృష? ప్రారంభించారు.ఈ సందర్భంగా క ృష? మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దొడ్డు బియ్యం తినలేక, సన్న బియ్యం కొనలేక, పేద ప్రజలు పలు రకాల ఇబ్బందులు పడ్డారని దీంతో దొడ్డు బియ్యం పక్కదారి పట్టాయని ఆరోపించారు. నాణ్యమైన సన్నబియ్యాన్ని తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు,ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సైదమ్మ, గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుద్దటి లక్ష్మారెడ్డి,కాటిక రామస్వామి, నెంట శ్రీను, కేశమళ్ళ చెన్నమ్మ, వరికుప్పల తిర్పతమ్మ, ఆంజనేయులు,రాఘవులు, జంగయ్య,లక్ష్మినారి,వెంకటయ్య, రాములు,క ృష?య్య,బాలయ్య,సుధాకర్ శ్రీశైలం,మహేష్,ప్రవీణ్,కిరణ్, అరుణ్ కుమార్, గ్రామ పంచాయితీ సిబ్బంది, డీలర్స్ కేశమళ్ళ బిక్షపతి, గజ్జె రామస్వామి తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణీ చేసిన ఆర్డిఓ.,

నాగల్ గిద్ద మండలం /ఏప్రిల్/3/పల్లె వెలుగు ) నాగల్ గిద్ద మండలం ముక్తాపూర్ లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఆర్డిఓ అశోక్ చక్రవర్తి...

నాగల్ గిద్ద . మండల పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలో గురువారం నారాయణఖేడ్ ఆర్డిఓ అశోక్.చక్రవర్తి సన్న బియ్యంను లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం ను లబ్ధిదారులు సద్యోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాసిల్దార్ శివక ృష? మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్యరావు డీలర్ సంఘం మండల అధ్యక్షులు సంగు శెట్టి పటేల్. మాజీ ఎంపిటిసి సంజీవ్ పటేల్ డీలర్ విట్టల్.తదితరులు పాల్గొన్నారు



# సమయపాలన పాటించని ఉపాధ్యాయులకు మెమో జారీ.



కేసముద్రం, ఏప్రిల్ 03 పల్లె వెలుగు కేసముద్రం మండలం లోని రాజీవ్ నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో గురువారం పాఠశాల ప్రారంభ సమయానికి ఉపాధ్యాయులు లేరనే గ్రామస్థుల సమాచారం మేరకు కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి పాఠశాలను సందర్శించారు. ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు పద్మశ్రీ, రాజు లు పాఠశాల సమయానికి రాకుండా ఆలస్యంగా విధులకు హాజరైనట్లు నిర్ధారించుకొని, జిల్లా విద్యాశాఖాధికారి సూచనల మేరకు, సమయపాలన పాటించని ఇద్దరు ఉపాధ్యాయులకు సంజాయిషీ మెమో జారీ చేస్తూ, ఒకరోజు వేతనము నిలిపి వేస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు.

# ఆటిజం పిల్లల అభివృద్ధిపై ప్రత్యేక కథనం





**-మానసిక వైకల్యం తొలగించడమే రాష్ట ప్రభుత్వ ధ్యేయం**
**-ప్రత్యేక శిక్షణతో ఆటిజం గల పిల్లలలో విశేష పురోగతి**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 03 .పల్లె వెలుగు ):ఆటిజం (సాధారణ పిల్లలలా లేకపోవడం) మోటార్ స్కిల్స్ అలశ్యం వంటి సమస్యలు వున్న పిల్లలు డిఇసి సెంటర్ ద్వారా సాధారణ జీవితానికి చేరుకోని శారీరక, మానసికంగా అభివృద్ధి చెందుతున్నారు. జిల్లా కలెక్టర్ జి రాజకుమారి గురువారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఆటిజం సెంటర్ ను సందర్శించి పిల్లల ఎదుగుదల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఆటిజం సంబంధిత వైకల్యాలపై ప్రత్యేక శిక్షణ, సరైన మార్గదర్శకత్వం ఉంటే ఈ పిల్లలు సాధారణ జీవనానికి దగ్గర అయ్యే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను అమలు చేస్తుందని, ఆటిజం కలిగిన పిల్లలకు స్పీచ్ తెరపి, బిహేవియర్ మోడిఫికేషన్, ఫిజియోథెరపీ వంటి సేవలను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. డిఇసి సెంటర్ ద్వారా శిక్షణ పొందుతూ శారీరిక, మానసికంగా అభివృద్ధి చెందుతున్నారు.

ప్రత్యేక శిక్షణ, స్పీచ్ థెరపీ, బిహేవియర్ మోడిఫికేషన్, ఫిజియోథెరపీ వంటి విధానాల ద్వారా వీరు సామాజికంగా మేలిమి మార్పులు సాధించారు. ఈ కేంద్రంలో శిక్షణ పొందిన చాలా మంది పిల్లలు స్కూల్‌కు వెళ్ళే స్థాయికి చేరుకోవడం, స్వతంత్ర జీవన నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడం, ఇతరులతో మెలగడం వంటి అనేక అంశాలలో పురోగతి సాధించారు.డిసిఐ సెంటర్ లో అందిస్తున్న సేవల వల్ల ఈ ప్రత్యేక అవసరాలున్న పిల్లలు విశ్వాసంతో ముందుకు సాగుతున్నారని క్రింద పేర్కొన్న విజయ గాథలు నిరూపిస్తున్నాయి.

## వైభవంగా నందవరం చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి ఉత్సవాలు







బనగానపల్లె ఏప్రిల్ 3 పల్లె వెలుగు కాశీ విశాలాక్షి అమ్మవారి స్వరూపమైన నందవరం చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి ఉత్సవాలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి తెల్లవారుజాము నుండి మొదలైన ఈ జ్యోతి ఉత్సవాలు అమ్మవారికి దిష్టి చుక్క పెట్టడంతో ప్రారంభమయ్యాయి. సుమారుగా 1000 జ్యోతులను భక్తులు తల మీద పెట్టుకొని మేళ తాళాలు డబ్బులు, నాట్య వాయిద్యాలతో వైభవంగా అమ్మవారికి సమర్పించారు. ఈ ఉత్సవాలకు వేలాదిగా భక్తజనం తరలివచ్చి ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరిపించారు .

**గండాదీపం( జ్యోతి)ని మోసి మొక్కుచెల్లించుకున్న బిసి ఇందిరా రెడ్డి** రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి జ్యోతి మహోత్సవంలో పాల్గొని అమ్మవారికి మొక్కు చెల్లించుకున్నారు. గురువారం ఉదయం నందవరం వచ్చిన శ్రీమతి ఇందిరా రెడ్డి స్థానిక శ్రీ చెన్నకేశవ ఆలయం వద్ద నుంచి (జ్యోతిని) గండాదీపం తలపై పెట్టుకుని పాదయాత్రగా బయలుదేరి అమ్మవారి సన్నిధికి వెళ్లి ఆలయంలో మొక్కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఆలయ ఈవో, సహాయ కమిషనర్ జి కామేశ్వరమ్మ, మాజీ ఛైర్మన్ పీవీ కుమార్ రెడ్డిలు ఉన్నారు. నూతన తెలుగు ఉగాది శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు, రైతులు ఏలాంటి సమస్యలు లేకుండా పాడిపంటలతో చల్లగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆమె తెలిపారు.











## రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు రెండు రోజులు మాత్రమే గడువు

రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 03 (పల్లె వెలుగు ): రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు రెండు రోజులు మాత్రమే గడువు ఉందని జిల్లా వ్యవసాయ అధికారి మురళీక ృష? తెలిపారు. గురువారం జిల్లా వ్యవసాయ అధికారి మురళి క ృష? ఆధ్వర్యంలో రుద్రవరం మండలం లోని రైతు సేవా కేంద్రాల సిబ్బంది తొ సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ మాట్లాడుతూ మండలం లో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదులో 68% మాత్రమే పూర్తి చేసారని తెలిపారు. రాబోయే రెండు రోజుల లోపు 100% శాతం పూర్తి చేయాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బందిలో తక్కువగా నమోదు చేసిన వారిలో నిర్దేశించిన లక్ష్యాలను ఎందుకు చేరుకోలేకపోయారో కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఇందుకు రైతు సేవ కేంద్రాల సిబ్బంది వివరణ ఇస్తూ డీ పట్టా భూములు ప్రభుత్వ భూములు ఇనాం భూములు రి సర్వే చేసిన గ్రామాలలో జాయింట్ ఎల్ పి ఎం ఎస్ పలు సమస్యల కారణాల వలన లక్ష్యాలను సాధించలేకపోయామని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు కే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇంకా ఎవరైతే రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు రెండు రోజుల లోపల తమ రైతు సేవ కేంద్రాల సిబ్బంది వద్దకు వెళ్లి తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలకు అర్హులుగా మారాలని సూచించారు. అలాగే రైతు సేవ కేంద్రాల సహాయకులు రైతులకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.సుమతి విస్తరణ అధికారులు, రైతు సేవ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.



## వక్ఫ్ సవరణ విశ్వ హిందూ పరిషత్ విజయం



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 03 . పల్లె వెలుగు ):విశ్వహిందూ పరిషత్ విశేష సంపర్క విభాగం ప్రతి సంవత్సరం పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో గౌరవ పార్లమెంట్ సభ్యులను కలిసి సమాజంలో సమస్యగా ఉన్నటువంటి రెండు మూడు అంశాలను ప్రస్తావించి వాటికి పరిష్కారం పార్లమెంటులో ఆలోచించమని కోరడం ఆనవాయితీ.గత సంవత్సరం డిసెంబర్ నెలలో విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ప్రతినిధి బ ృందం యర్రం విష?వర్ధన్ రెడ్డి , తూముకుంట ప్రతాపరెడ్డి , పోలేపల్లి సందీప్ ఎంపీ సంపర్క అభియాన్ లో భాగంగా ఢిల్లీకి వెళ్లి మన రాష్ట్రానికి సంబంధించినటువంటి అన్ని రాజకీయ పార్టీల పార్లమెంట్ సభ్యులను మరియు రాజ్యసభ సభ్యులను కలిసి పార్లమెంటులో వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదాన్ని తెలుపమని కోరడం జరిగింది.తతాలీతంగానే నేడు వక్ఫ్ సవరణ చట్టము ఉభయ చట్టసభల్లో ఆమోదం పొందినదని....అన్ని వర్గాల వారికి మేలు చేకూరేలా , దేశభద్రతను ద ృష్టిలో ఉంచుకుని వక్ఫ్ చట్టాన్ని సవరణ చేయడం జరిగిందని విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్రం విష?వర్ధన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియజేసారు.

## తెల్ల రేషన్ కార్డు దారులందరికి సన్న బియ్యం



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డు దారులందరికి సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా ఈరోజు వెల్దండ మండల కేంద్రంలో రేషన్ షాపు దగ్గర ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొయ్యల పుల్లయ్య బస్నమోని శ్రీనివాసులు మట్ట భరత్ గౌడ్ మనపాటి భారతమ్మ తాండ్ర సంజీవ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి రషీద్ తిరుపతిరెడ్డి గుద్దటి కష్టాలు రేవెల్లి రాజు గంగాపోగుఆంజనేయులు దాసరి మహేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

## జొన్నలు హైబ్రిడ్ రకము ప్రభుత్వ కనీస మద్దత్తు ధరకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**-జాయింట్ కలెక్టర్ సి విష్ణుచరణ్**



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 03 . పల్లె వెలుగు ):ప్రస్తుతము జొన్నలు కనీస మద్దత్తు ధర క్వింటాలుకి రూ.3,371/- రైతులందరు జొన్నలను పౌర సరఫరాల సంస్థ ద్వార ప్రభుత్వ కనీస మద్దత్తు ధరకు విక్రయించాలన్నారు.01.04.2025 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఇచ్చిన సర్క్యులర్ ఆదేశాల ప్రకారం నంద్యాల జిల్లాలో పండి%శీ%చిన జొన్నలు అయిన హైబ్రిడ్ రకము అయిన (సి 43/మహేంద్ర రకము), జొన్నలను ప్రభుత్వ కనీస మద్దతు ధరకు రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయుటకు ఆదేశాలు జారీ చేయడం జరిగినదన్నారు. రైతులందరు తమ సమీప రైతు సేవా కేంద్రాల నందు ఈ క్రాప్ మరియు కే వై సి తో పాటు తమ పేర్లను నమోదు చేయించుకావాలన్నారు.. ఈ క్రాప్ మరియు తో పాటు తమ పేర్లను నమోదు చేయించుకున్న రైతులు మాత్రమే కొనుగోలుకు అర్హులనీ తెలిపారు.జిల్లాలోని రైతు లందరికీ తెలియచేయడం ఏమనగా, రైతులు తాము పండించిన జొన్నలను ప్రభుత్వం నిర?యించినటువంటి కనీస మద్ధతు ధర క్వింటా కు రూ.3,371/- చొప్పున ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలకు లోబడి కొనుగోలు జరపాలన్నారు. హమాలీలను రైతులే ఏర్పాటు చేసుకుంటే హమాలీ ఖర్చులను ప్రభుత్వమే అదన%శీ%గా ఇస్తుందన్నారు. గోనే సంచులను మరియు జొన్నలను రవాణా చేయుటకు గల రవాణా ఖర్చులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ భరిస్తుందన్నారు. కొనుగోలు చేసిన వెంటేనే ప్రభుత్వం నిర?యించిన కనీస మద్దతు ధర మొత్తాన్ని రైతుల బ్యాంక్ ఖాతాలో నేరుగా జమచేయడం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని జిల్లాలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ సి.విషు? చరణ్ తెలిపారు.

## జాబ్ మేళ నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగము చేసుకోవాలి



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 03 . పల్లె వెలుగు నంద్యాల 03-04-2025: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వ ృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నంద్యాల నియోజకవర్గంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణము నందు 2025 ఏప్రిల్ 10న జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి పి.సోమ శివారెడ్డి, జిల్లా నైపుణ్యాభివ ృద్ధి అధికారి వి. శ్రీకాంత్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శశికళ, కోఆర్డినేటర్ పార్వతి, మరియు ప్లేస్మెంట్ అధికారి కె.సుబ్బన్న పాల్గొన్నారు.ఈ జాబ్ మేళాకు 14 ప్రైవేటు కంపెనీలు ఔరోబిందో ఫార్మసీ , గ్రీటెచ్ ఇండస్ట్రీస్ , రేస్ డైరెక్ట్ సర్వీసెస్, నవత రోడ్డు ట్రాన్స్పోర్ట్, అపోలో ఫార్మసీ, అమెజాన్ , తదితర కంపెనీలకు చెందిన హెచ్ ఆర్ ప్రతినిధులు పాల్గొంటారని తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనుటకు పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, బి టెక్ మెకానికల్ ) ,మరియు పీజీ పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులన్నారు. కావున జిల్లా లోని నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగము చేసుకో గలరని తెలియ జేశారు. వీటికి సంబంధించిన ఇతర వివరముల కొరకు 8297812530,9182217075 నెంబర్లకు లేదా %ఋఙజూబఅఋఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% సంప్రదించాలని తెలియజేశారు.అనంతరం జాబ్ మేళకు సంబంధించిన జిల్లా కలెక్టర్ పోస్టర్ ను ఆవిష్కరించారు.

## విద్యార్థులను వినూత్న అవకాశాలను అందిపుచ్చుకోవాలి



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 03 . పల్లె వెలుగు ):శాంతిరాం ఇంజనీరింగ్ అటానమస్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ( డేటా సైన్స్) శాఖకు చెందిన రెండో సంవత్సరం మరియు మొదటి సంవత్సరం విద్యార్థులు మొత్తం 280 మంది కలిసి కళాశాలలో డిపార్ట్మెంట్ క్లబ్ డేటా క్రాలర్లు అనే ఈవెంట్ ని ఏప్రిల్ 3 2025న నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు టెక్నికల్ ఈవెంట్స్ ఐడియా తాను, లీటకోడ్, అపటిట్యూడ్ టెస్ట్ మరియు నాన్ టెక్నికల్ ఈవెంట్స్ ఆన్లైన్ గేమింగ్ మరియు కల్చరల్ డ్రామాలను నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం.వి సుబ్రహ్మణ్యం గారు విద్యార్థులను ఉద్దేశించి వినూత్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని వాళ్ళని మోటివేట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్య విభాగాధిపతి రమాదేవి మరియు కోఆర్డినేటర్ చరణ్ మరియు డేటా సైన్స్ ఫాకల్టీ పాల్గొనడం జరిగింది.



# నంద్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ స్కూల్ మరియు కళాశాలలో శక్తి యాప్ పై విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు...







### చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 03 . పల్లె వెలుగు ) నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అదిరాజ్ సింగ్ రాణా %శ్రూా% గారి ఆదేశాలమేరకు నేడు చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో మరియు వివిధ కళాశాలలో నంద్యాల పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు విద్యార్థినే విద్యార్థులతో మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో మహిళలపై జరిగే నేరాలు, ఈవ్ టీజింగ్ మరియు రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కొరకు తీసుకొని వచ్చిన శక్తి యాప్ ను ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మహిళలు ఏదైనా ప్రమాదంలో ఉన్నప్పుడు తక్షణ సహాయం అందించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ యాప్ వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది. అంతేకాకుండా సైబర్ క్రైమ్ నేరాల బారిన పడకుండా తమ్మును తాము ఎలా రక్షించుకోవాలో ఒకవేళ ఎవరైనా సైబర్ నేరకాల చేతిలో పడి మోసపోతే వెంటనే 1930 నంబర్లకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని తెలియజేశారు. అనుమానాస్పద వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్లు, సోషల్ మీడియా మోసాలు గురించి అవగాహన కల్పించారు. సైబర్ మోసాల బారిన పడకుండా ఉండాలంటే మీ వ్యక్తిగత సమాచారం ఎవరితోను పంచుకోరాదని బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన విషయాలు %బ్రూా% తదితర వాటిని ఎవరికి షేర్ చేయరాదని తెలియజేశారు.

**జిల్లా పోలీస్ కార్యాలయం,నంద్యాల**

# ఓర్వకల్లు విమానాశ్రయం లో ప్రయాణికుల అవసరాల మేరకు ఏర్పాట్లు చేయండి



**జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య**

కర్నూలు, పల్లె వెలుగు ....కర్నూలు జిల్లా ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జాయింట్ కలెక్టర్ బి.నవ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మిని కానారేన్స్ హాలులో ఏరోడ్రోమ్ కమిటీ, ఎయిర్ ఫీల్డ్ ఎన్విరాన్మెంట్ కమిటీ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఏర్పోర్ట్ డైరెక్టర్ విధ్యా సాగర్ ను ఆదేశించారు. ఎయిర్పోర్ట్ ఆవరణంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అందులో పండ్లను ఇచ్చే చెట్లు లేకుండా చూడాలని కోరారు. జిల్లా అధికారులు అందరూ ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ కు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని జాయింట్ కలెక్టర్ కోరారు. ఎయిర్పోర్టులోని చెత్త ను గతంలో లాగా డంప్ యార్డు ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఓర్వకల్లు ఎంపీడీవో కు సూచించారు.

ఈ సందరరేగా ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ 2024 సంవత్సరం లో ఏర్పోర్ట్ నందు యాంటీ హైజాక్ మరియు బాంబు బెదిరింపు కు చెందిన మాక్ డ్రిల్ నిర్వహించుకున్నామని జాయింట్ కలెక్టర్ కు తెలియజేశారు.ఈ సమావేశానికి ఎయిర్పోర్ట్ డైరెక్టర్



విద్యాసాగర్, డి ఎం అండ్ హెచ్ ఓ శాంతి కల, కర్నూలు డి ఎస్ పి బాబు ప్రసాద్, ఐబి డి ఎస్ పి మధు ,ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి, డిడి మైన్స్ రవిచంద్ర, ఎలక్ట్రికల్ డి ఈ శేషాద్రి, ఎంపీడీవో శ్రీనివాసులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఉపాధ్యాయులకు 12 నెలల వేతనం ఇవ్వాలి.




ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 3 జిల్లాలో ప్రైవేటు విద్యా సంస్థలలో పని చేస్తున్న అధ్యాపకులకు 12 నెలల వేతనం చెల్లించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు గురువారం నాడు ప్రొద్దుటూరులో స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందరరేగా శివకుమార్ మాట్లాడుతూ జిల్లా లో ప్రైవేటు,కార్పొరేటు విద్యా సంస్థల యాజమాన్యాలు అందులో పని చేస్తున్న అధ్యాపకులతో వెట్టిచాకిరి చేస్తించుకుంటున్నారని అన్నారు.శ్రమకు తగ్గ వేతనం లేక ప్రైవేటు ఉపాధ్యాయులు సతమతం అవుతున్నారని అన్నారు.యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద సంవత్సరానికి ఫీజులు వసూలు చేస్తూ ఉపాధ్యాయులకు మాత్రం 10 నెలల వేతనం ఇచ్చి సరిపెడులుతున్నారని.పాఠశాలలు,కళాశాలల విద్యార్థులకు ర్యాంకులు రావాలన్న,స్కూల్స్,కాలేజీలలో అడ్మిషన్ లు పెరగాలన్న కీలక భూమిక అందులో పని చేస్తున్న సిబ్బందిదే అన్నారు.కనీస సౌకర్యాలకు నోచుకోని జీవితాలు ప్రైవేటు విద్యాసంస్థల పనిచేస్తున్న ఉపాధ్యాయులు ది అన్నారు. కనీసం పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం అంటివి ఏవి లేకుండా ఉద్యోగ భద్రత కూడా లేకుండా సంవత్సరాల తరబడి పాఠశాల అభివృద్ధి కోసం పనిచేస్తూ ఉన్న వాళ్లకు గుర్తింపు లేదన్నారు. ప్రభుత్వాలు సైతం ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన వారిని ఎక్కడ పట్టించుకునే దాఖలాలు లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వమైన ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యల ఆలకించి వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. సమావేశంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మేరీ కుమార్,విశ్వనాథ్ లు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డు కాలనీలో ఓపెన్ జిమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి గ,మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 3 గోపవరం పంచాయితీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ పార్క్ నందు ఓపెన్ జిమ్ ప్రారంభించడం జరిగినది, అనంతరం %మీరూా% గారు మాట్లాడుతూ భగత్ సింగ్ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ వాసులు వాకింగ్ వచ్చే వారికి పార్కులో ఓపెన్ జిమ్ ఆరోగ్యకరంగా ఉండేందుకు ఉపయోగపడుతుందని, ప్రతిఒక్కరు ఉపయోగించుకోవాలని తెలియజేయడం జరిగినది కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ,యువనాయకుడు బచ్చల వీరప్రతాప్, స్థానిక నాయకులు పొట్టు లక్ష్మీరెడ్డి, లక్ష్మణ్, ఈశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, నాగేశ్వరారెడ్డి, తిరుమలరెడ్డి,జయరామిరెడ్డి,సునీల్,కొండయ్య,వెంకటరాముడు ఇతర నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ విశ్రాంత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



# రక్తహీనత వాటి(ఎనీమియా)నివారణ గురించి ఉచిత వైద్య శిబిరం.



పల్లె వెలుగు గడివేముల. గడివేముల మండలం జిందాల్ సిమెంట్ పార్టీ వారి ఆధ్వర్యంలో ఈరోజు బిలకల గూడూర్ గ్రామంలో ఉన్న మండల పరిషత్ స్కూల్ నందు పిల్లలకు రక్తహీనత గురించి పరీక్షలు నిర్వహించి వాటికి తగిన ఐరన్ సిరప్ లను ఏ విధంగా ఉపయోగించాలి అనే కార్యక్రమం పై వారు మాట్లాడుతూ నేటి కాలంలో ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారు. ఇది పురుషులతో పోలిస్తే స్త్రీలలో, చిన్నపిల్లలలో ఎక్కువగా కనిపిస్తుంది. శరీరంలో హీమోగ్లోబిన్ తక్కువగా తయారవడం వల్ల ఎర్ర రక్త కణాల సంఖ్య తగ్గడంతో రక్తహీనత (ఎనీమియా) సమస్య వస్తుంది. హిమోగ్లోబిన్ అనేది ఎర్ర రక్త కణాలలో కనిపించే ప్రోటీన్. ఇది మన శరీరంలోని ఎముక మజ్జలో (బోన్ మ్యారో) తయారవుతుంది. ఇది ఎర్ర రక్త కణాలకు రంగును ఇవ్వడమే కాక ఊపిరితిత్తుల నుంచి ఆక్సిజన్ను శరీరంలోని అన్ని అవయవాలకు తీసుకువెళ్తుంది. రక్తహీనతతో బాధపడుతున్న వారి శరీరంలోని అవయవాలు సరిగా పనిచేయకపోవడంతో వారికి అనేక అనారోగ్య సమస్యలు దరిచేరుతాయి. సాధారణంగా ఆడవారిలో ప్రతి 100 మిల్లీ లీటర్ల రక్తంలో 12 గ్రాములు, గర్భిణీ స్త్రీలలో 11 గ్రాములు, బాలింతలలో 12 గ్రాముల కన్నా రక్తం తగ్గితే వారు రక్త హీనతను కలిగి ఉన్నారని అర్థం ఇలాంటి వారికి తగిన పరీక్షలు నిర్వహించి జిందాల్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో ఉచితంగా ఐరన్ టానిక్ సిరప్ ను అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో డాక్టర్ సావిత్రి, (సిఎస్ఆర్ టీం)భాస్కర్, రవికుమార్, విజయలక్ష్మి,వంశీ,సిస్టర్ ఉమా, గ్రామ ప్రజలు గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు..



## ప్రైవేటు ఉపాధ్యాయులకు 12 నెలల వేతనం ఇవ్వాలి

**- పీడీఎస్యూ రాష్ట్ర అధ్యక్షులు రఫీ**



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 03 . పల్లె వెలుగు ):రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యా సంస్థలలో పని చేస్తున్న అధ్యాపకులకు 12 నెలల వేతనం చెల్లించాలని పీడీఎస్యూ రాష్ట్ర అధ్యక్షులు రఫీ తెలిపారు. ఈ సందరరేగా పీడీఎస్యూ రాష్ట్ర అధ్యక్షులు రఫీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు,కార్పొరేటు విద్యా సంస్థల యాజమాన్యాలు అందులో పని చేస్తున్న అధ్యాపకులతో వెట్టిచాకిరి చేస్తించుకుంటున్నారని అన్నారు.శ్రమకు తగ్గ వేతనం లేక ప్రైవేటు ఉపాధ్యాయులు సతమతం అవుతున్నారని అన్నారు.యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద సంవత్సరానికి ఫీజులు వసూలు చేస్తూ ఉపాధ్యాయులకు మాత్రం 10 నెలల వేతనం ఇచ్చి సరిపెడులుతున్నారని.పాఠశాలలు,కళాశాలల విద్యార్థులకు ర్యాంకులు రావాలన్న, స్కూల్స్,కాలేజీలలో అడ్మిషన్ లు పెరగాలన్న కీలక భూమిక అందులో పని చేస్తున్న సిబ్బందిదే అన్నారు.కనీస సౌకర్యాలకు నోచుకోని జీవితాలు ప్రైవేటు విద్యాసంస్థల పనిచేస్తున్న ఉపాధ్యాయులు ది అన్నారు. కనీసం పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం అంటివి ఏవి లేకుండా ఉద్యోగ భద్రత కూడా లేకుండా సంవత్సరాల తరబడి పాఠశాల అభివృద్ధి కోసం పనిచేస్తూ ఉన్న వాళ్లకు గుర్తింపు లేదన్నారు. ప్రభుత్వాలు సైతం ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన వారిని ఎక్కడ పట్టించుకునే దాఖలాలు లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వమైన ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యల ఆలకించి వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న యూనివర్సిటీ అధికారులు....

**కళాశాలలపై చర్యలు ఎక్కడ..**
**కొత్తగా వచ్చిన వైస్ ఛాన్సర్ గారు స్పందించాలి..**
**రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్....**

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 3 రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు, ఈ సందరరేగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ, యోగి వేమన యూనివర్సిటీ అధికారులు కళాశాలలపై చర్యలు తీసుకోవడంలో పూర్తిగా ప్రభుత్వ నిబంధనలను పక్కన పెట్టి ఎటువంటి యు జి సి నామ్స్ పాటించకుండా కళాశాలలో ఏ విధంగా నైనా నడుపుకోవచ్చు అనే విధంగా వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, యూనివర్సిటీ అధికారులు కళాశాలలపై చర్యలు తీసుకోకుండా ఈ విధంగానే ఉంటారా లేదా చర్యలు తీసుకొని యు జి సి నామ్స్ పాటించే విధంగా కళాశాలపై చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేస్తారా లేదా అనే సందేహాలు వెళ్లవెత్తుతున్నాయని వారన్నారు, జిల్లావ్యాప్తంగా కళాశాలలు విచ్చలివిడిగా సత్రాలలో అపార్ట్ మెంట్ షాపింగ్ కాంప్లెక్స్ లలో ఎటువంటి బిల్డింగ్ ప్లానింగ్ లేకుండా ఎటువంటి ఫైర్ సేఫ్టీ లేకుండా నడుపుతున్నటువంటి కళాశాలలు జిల్లా వ్యాప్తంగా ఎన్నో ఉన్నాయని వీటన్నిటి పైన కొత్తగా వచ్చిన వైస్ ఛాన్సర్ గారు స్పందించి ఇటువంటి కళాశాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఈ సందరరేగా తెలియజేస్తున్నాం లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం....



# ఉపాధి హామీ కూలీల మస్టర్ రిజిస్టర్ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



మొగల్తూరు: చీఫ్ బ్యూరో ఏప్రిల్ 3 పల్లె వెలుగు

జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా పెద్ద ఎత్తున పని దినాల కల్పనకు కార్యాచరణ రూపొందించి అమలు చేయడం జరుగుచున్నదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

గురువారం మొగల్తూరు మండలం వారతిప్ప మురుగు కాలువ నందు ఉపాధి హామీ కూలీల ద్వారా జరుగుచున్న కిక్కిస తొలగింపు పనులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మస్తర్ రిజిస్టర్ను పరిశీలించి ఎంతమంది హాజరయ్యారు, ఎన్ని రోజులు పని కల్పించారు, ఎన్ని గంటలకి పనికి హాజరవుతున్నారు, తదితర వివరాలను తెలుసుకొని హాజరను స్వయంగా పిలిచి పనికి వచ్చిన వారి హాజరుని నిర్ధారణ చేసుకున్నారు. ఈ సందరరేలో కొందరు కూలీలు మాట్లాడుతూ వ్యవసాయ పనులు లేవని, వయస్సు కారణంగా వ్యవసాయ పనులు కూడా చేయలేకపోతున్నామని ఉపాధి హామీ పనులు కల్పించడం వలన మాకు పని దొరుకుతుందని చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ వద్ద ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జాబ్ కార్డ్ నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి పని కల్పించడం లక్ష్యంగా కార్యాచరణ రూపొందించి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. వారతిప్ప డ్రైన్ కిక్కస తొలగింపు పనుల నిమిత్తం 537 పని దినాలను కల్పించడం జరిగిందన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్న కారణంగా పని ప్రదేశాలలో ఓఆర్ఎస్ తోపాటు అవసరమైన మందులను సిద్ధంగా ఉంచాలన్నారు. త్రాగునీరు, మజ్జిగ అందించేందుకు ఏర్పాటు చేయాలన్నారు. పని కోరిన వారికి తప్పకుండా పనిని కల్పించాలని డ్వామా అధికారులను ఆదేశించారు. వారతిప్ప వాడకం నీటి చెరువు నందు నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నామని కొంతమంది ఉపాధి హామీ కూలీలు కలెక్టర్ తెలియజేయగా పరిశీలించి వెళ్తానని బదులిచ్చారు.

అనంతరం వారతిప్ప వాడకం నీటి చెరువును స్వయంగా పరిశీలించి ఎంపీడీవోతో మాట్లాడారు. వంతుల వారి విధానం వలన నేటి నుండే నీటిని నింపడం జరుగుచున్నదని, వాడకం నీటికి ఇబ్బంది ఉండదని తెలిపారు. ఈ సందరరేలో



డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ డా.కేసిహెచ్ అప్పారావు, మొగల్తూరు తహాసిల్దార్ కె.రాజ్ కిషోర్, ఎంపీడీవో సిహెచ్ త్రిశూల పాణి, డ్వామా అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# దివ్యాంగులు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకోండి

**దివ్యాంగులు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకోండి**

**దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు 5% రిజర్వేషన్ అమలు**

**శ్రీమతి. కే. శిరీష జిల్లా సంక్షేమ అధికారి మహిళా ,శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ**

ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 3(పల్లె వెలుగు )

ములుగు జిల్లాలోని దివ్యాంగులందరూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం నందు స్వయం ఉపాధి పొందుట కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నది. కాగా ఇట్టి పథకము నందు దరఖాస్తు చేసుకొను దివ్యాంగులకు 5% రిజర్వేషన్ అమలులో ఉన్న విషయం ద ృష్ట్యా ప్రతి ఒక్క దివ్యాంగులు ఇట్టి విషయాన్ని ద ృష్టిలో ఉంచుకొని లోన్ కొరకు దరఖాస్తు చేసుకోగలరు.

మొత్తం కేటాయించిన యూనిట్లలో దివ్యాంగులకు 5% రిజర్వేషన్ అమలవుతుంది ఈ యొక్క అవకాశం ఏప్రిల్ 14 వరకు పొడగించడం జరిగినది. కావున ఆసక్తిగల ప్రతి ఒక్క దివ్యాంగులు రాజీవ్ యువ వికాసం పథకం నందు దరఖాస్తు చేసుకోగలరని జిల్లా సంక్షేమ అధికారి, మహిళా ,శిశు, దివ్యాంగుల మరియు వయోవ ృద్ధుల సంక్షేమ శాఖ, శ్రీమతి. కే. శిరీష తెలియజేయుచున్నారు.



# కాశినాయన మండలం నరసాపురంలో రేషన్ షాప్ సీజ్



కాశి నాయన పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 3 రేషన్ షాపును ఆకస్మిక తనిఖీ చేసిన ఎనో్ఫర్స్మెంట్ డిటి శివశంకర్... 50 బస్తాల బియ్యం , 75 కిలోల చక్కెర తక్కువగా ఉన్నట్లు గుర్తించి కేసు నమోదు...

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ) ఏప్రిల్ 3: కుప్పం పట్టణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు ను కుప్పం పురపాలక సంఘం టిడిపి అధ్యక్షులు రాజకుమార్, కుప్పం నియోజకవర్గ విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, టీడీపీ కొత్తపేట ఇన్చార్జ్ అప్పు లు కలిసి లబ్ధిదారులైన సమీమ్, రమాదేవి, జీవరత్నంలకు గురువారం అందిచారు. చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు క ృతజ్ఞతలు తెలిపారు.

# ఏప్రిల్ 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాక సమావేశం .






ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3పల్లె వెలుగు ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మరియు ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి .పిలుపు మేరకు. ఏప్రిల్ 4 శుక్రవారం ఉదయం 10 గంటలకు ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆవరణలో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాక సమావేశం జరుగును ఈ సన్నాక సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి . హాజరుకానున్నారు కావున ములుగు జిల్లాలో ఉన్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు ఉద్యమకారులు ఆత్మ చైర్మన్లు గ్రామ కమిటీ అధ్యక్షులు మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు సర్పంచులు, వార్డు మెంబర్స్, కోఆప్షన్స్, సభ్యులు పిఎ సిఎస్ చైర్మన్లు డైరెక్టర్లు మరియు బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ మహిళ అధ్యక్షురాలు. మైనార్టీ సెల్ అధ్యక్షులు, బీసీ సెల్ అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు, ఎస్టి సెల్ అధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుతున్నాము వెంకటాపూర్ బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి

# మంత్రులు, ఎమ్మెల్యేలు నెలకు 4 రోజులు పల్లె నిద్రలు చేయాలి: సీఎం చంద్రబాబు



పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 3 ఏపీ క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా మాట్లాడారు. మంత్రులు, ఎమ్మెల్యేలు గ్రామాల్లో 'పల్లె నిద్ర' చేయాలని దిశానిర్దేశం చేశారు. నెలలో నాలుగురోజులపాటు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు చెప్పాలన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో నాలుగో వంతు కూడా పొరుగు రాష్ట్రాల్లో అమలు కావడం లేదని చెప్పారు. ప్రభుత్వ పథకాలను విస్త ృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం సూచించారు. మరోవైపు రుషికొండ ప్యాలెస్ పై మంత్రులతో సీఎం చర్చించారు. భవనాలను ఏం చేయాలన్న దానిపై చర్చించారు. మొదట మంత్రులంతా ఆ ప్యాలెస్ ను సందర్శించాలన్నారు. ఆ తర్వాత ఏం చేద్దామనే అంశంపై అభిప్రాయాలు చెప్పాలని మంత్రులకు చంద్రబాబు సూచించారు.

# టి.డి.ఆర్. బాండ్ల జారీకి నేడు స్పెషల్ డ్రైవ్

## కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ మూడో పల్లె వెలుగు టీడీఆర్ బాండ్ల జారీ కోసం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని కమిషనర్ ఎన్.మౌర్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణంలో భాగంగా స్థలాలు కోల్పోయిన వారికి టీడీఆర్ బాండ్లను త్వరితగతిన జారీ చేసేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి కార్యాలయంలో స్పెషల్ డ్రైవ్ లో నిర్వహిస్తారని తెలిపారు. ఈ డ్రైవ్ నందు టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత, అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసులు పాల్గొని, టీడీఆర్ బాండ్ల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేయించడం, ఇతర సమస్యలు పరిష్కరించడం వంటివి చేస్తారని తెలిపారు. ముఖ్యంగా వాలిడేషన్ చేయించుకునే వారు ఆధార్ కార్డు, పాన్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని తెలిపారు, ఆన్లైన్ ఎండార్స్మెంట్ ఇచ్చిన వారు, షార్ట్ ఫాల్ ఇచ్చిన వారు రావాలని తెలిపారు. టీడీఆర్ బాండ్లు పొందాల్సిన వారు స్పెషల్ డ్రైవ్ కు తగిన డాక్యుమెంట్లతో హాజరుకావాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి.



**నూతన పరిజ్ఞానంతో విద్యార్థులకు విద్యాబోధన.**

**కష్టపడే వారికి ఏలాంటి వ్యాధులు దరి చేరవు.**


**హాస్టల్లు ఇల్లు లాంటివి.**

**రాష్ట పంచాయతీరాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3 పల్లె వెలుగు . విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటూనే చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలని, జిల్లాలో నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన అందించడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం తాడ్వాయి మండలంలోని ప్రభుత్వ గిరిజన అశ్రమ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా , గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యా బోధన చేస్తున్న విద్యార్థిని విద్యార్థులు తమ తమ హాస్టల్ లను ఇల్లు లాగా చూసుకుంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కష్టపడే ప్రతి వ్యక్తికి ఎలాంటి వ్యాధులు సోకవని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేస్తూ ధరుడ్యాం పెంపొందించుకోవాలని సూచించారు. గత కొద్ది నెలల క్రితం పలు కంపెనీల సహకారంతో పాఠశాలలోని విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా విద్యా బోధన చేయడానికి అవకాశాలను మెరుగుపరచడం జరిగిందని, రానున్న రోజులలో ఆశ్రమ పాఠశాలలో సైతం కంప్యూటర్ ద్వారా నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన చేయడం జరుగుతుందని అన్నారు. పట్టణ ప్రాంతాల్లోని విద్యార్థులకు త్వరగా తిన ఇంగ్లీష్ రావడానికి కంప్యూటర్లు ఎంతగానో దోహదపడుతున్నాయని, ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సైతం సులభతరంగా ఇంగ్లీష్ నేర్చుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ములుగు మండలం జగ్గన్నపేట, తాడువాయి మండలంలోని ఆశ్రమ కళాశాలలకు అధికారికంగా అనుమతి వచ్చిందని, చిన్నతనం నుండే కంప్యూటర్ ధ్యానం నేర్చుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరికి ఎంత జ్ఞానం ఉన్నప్పటికీ ఇంగ్లీష్, కంప్యూటర్ జ్ఞానం లేని పక్షంలో అంత వ ృధా అవుతుందని, రానున్న రోజులలో స్వఛ్ఛంద సంస్థల సహకారంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో ఎంత ఎత్తు ఎదిగిన ఒదిగి ఉండాలని, పదిమందికి సహాయం చేసేలా, మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు, ఇతరులు గౌరవించే విధంగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు పెంపొందించే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు క ృషి చేయాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలకు చేరుకున్న మంత్రికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం 15 కంప్యూటర్లు కలిగి ఉన్న ల్యాబ్ ను ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుహాసిని, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# టిడిపి నేతల తీరుపై ప్రజాభిప్రాయ సేకరణ



చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ఏప్రిల్ 3 : కుప్పం నియోజకవర్గంలో టిడిపి నేతల తీరుపై టిడిపి ప్రభుత్వం ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రజాభిప్రాయాన్ని గురువారం సేకరించిందని ఆ పార్టీ నేతలు తెలిపారు. నామినేటెడ్ పదవుల రేసులో ఉన్న నేతల తీరుపై పార్టీ క్యాడర్ అభిప్రాయాన్ని తెలుసుకుంటుంది. గడిచిన రెండు రోజులుగా నియోజకవర్గంలో వేలాదిమంది పార్టీ శ్రేణులు అభిప్రాయాన్ని సేకరించినట్లు సమాచారం.

# పంట కాలువ ప్రక్షాళన -

## కుంటకు నీటి సరఫరా : ఇఓ అశ్వని కుమార్.



శిరివెళ్ల :- మండల కేంద్రంలోని ఆనకట్టకు కుంటకు కేసీ కెనాల్ నీటిని మళ్లించేందుకు ముళ్ళపోదలు పిచ్చి మొక్కలతో నిండిన పంటకాలువను ప్రక్షాళన దిశగా పనులు చేపట్టినట్లు శిరివెళ్ల మేజర్ పంచాయతీ ఈవో అశ్విని కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సుమారు 25వేల మందికి పైగా జనాభా నీటి అవసరాలను భూగర్ జలాలను పెంచే నీటి కుంటకు కేసీ కెనాల్ నీరు మళ్లించే ప్రధాన పంట కాలువలో సుమారు 30 మందికి పైగా కూలీలతో అడ్డంకులను తొలగించే పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. రెండు రోజుల నుండి విరామం ఎరుగకుండా నీటిని మళ్లించేందుకు క ృషి చేస్తున్నామని అన్నారు. ఒకవైపు రైతన్నలకు సైతం నీటి అవసరం ఉన్నందున రాత్రి సమయంలో ఆనకట్టకుంటకు నీరు వెళ్లకుండా దిగువ ప్రాంతానికి తీసుకు వెళ్లడం జరిగిందని త్రాగునీ త్రాగునీటి అవసరాల నిమిత్తం నీటిని మళ్లిస్తున్నందున స్థానిక పోలీసుల సహాయంతో కుంటను నీటిని నింపే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఆనకట్ట కుంట నిండుకుండలా నీటితో తొనిగిసలాడితే శిరివెళ్ల వెంకటేశ్వరపురం తదితర గ్రామాల ప్రజలకు భూగర్ జలాలు ఉత్పత్తి అయి బోరు బావులు పనిచేస్తాయని తెలియజేశారు. సుమారు రెండు కిలోమీటర్ల దూరం ఉన్నటువంటి పంట కాలువ ద్వారా నీటిని మళ్ళించాలంటే ముళ్ళపదలు పిచ్చి మొక్కలను తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఈ సందర్భంగా ఈఓ అశ్వని కుమార్ ఆయన పేర్కొన్నారు.

# డప్పు కళాకారులకు విరాళంగా డప్పులు అందించిన దాత టీచర్ సాంబశివుడు..



పల్లె వెలుగు గడివేముల నంద్యాల జిల్లా గడివేముల మండలం పెసరవాయి గ్రామానికి చెందిన సాంబశివుడు సొంత గ్రామమైన కొంతమంది( డప్పు) తప్పట కళాకారులకు తన వంతు సహాయ సహకారం అందించి మానవత్వం చాటుకున్నారు, ఈ కార్యక్రమంలో జి గరటయ్య అన్న మాన గ్రామంలో కులవ ృత్తి తప్పట జీవనంతో సాగిస్తున్న కళాకారులకు నీ వంతు తప్పట కళాకారు బ ృందానికి మీసహకారం అందించాలని కోరగా వెంటనే స్పందించిన సాంబశివుడు తన సొంత గ్రామం ( పెసరవాయి )అనే పేరు మర్చిపోకుండా ఎప్పుడూ ద ృష్టిలో ఉండే విధంగా కులవ ృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న తప్పట బ ృందానికి తన వంతుగా డప్పులు విరాళంగా ఇవ్వడం జరిగినది,వీటి విలువ సుమారు 12 వేల రూపాయలు ఉంటుంది, అడిగిన వెంటనే స్పందించిన సాంబశివుడు అన్నగారికి కళాకారుల బ ృందం ప్రత్యేకంగా క ృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గరటయ్య, ఎర్రోళ్ల స్వామి దాసు, కొమ్మనూరు రవి,సంజీవకర?, వెంకటరమణ, సామన్న, నాగేంద్రబాబు, మొదలగున వారు పాల్గొన్నారు..

# కేసీఆర్ పై 14 ఏళ్ల నాటి కేసు... కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

**కేసీఆర్ పై 2011లో రైల్ రోకో కేసు**

**తెలంగాణ హైకోర్టులో ఊరట**

**కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించిన ఉన్నత న్యాయస్థానం**




బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుకు తెలంగాణ హైకోర్టు ఊరటనిచ్చింది. ఉద్యమ సమయంలో ఆయనపై నమోదైన రైల్ రోకో కేసును కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. 2011 అక్టోబర్ 15న ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగంగా సికింద్రాబాద్లో రైల్ రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు కేసు నమోదు చేసి పలువురిని అరెస్టు చేశారు. ఈ కేసు ప్రజాప్రతినిధుల కోర్టులో పెండింగ్లో ఉండగా, కేసీఆర్ పిలుపు మేరకు రైల్ రోకో చేపట్టారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. అయితే, రైల్ రోకో జరిగిన సమయంలో కేసీఆర్ అక్కడ లేరని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం, కేసీఆర్పై నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు ఏప్రిల్ 3 : కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండలం రాళ్ళబూదుగురు సమీపంలో ఎతికపల్లి గ్రామం తమిళనాడు నుంచి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ ఐ నరేష్ తెలిపారు. ఎస్ ఐ నరేష్ మాట్లాడుతూ... ఎతికపల్లి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మినీ టెంపో లో రూ. 90 వేలు విలువైన 58 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తులసిరామ్, కుషాల్ కుమార్, నాగేంద్ర లను అరెస్టు చేసినట్లు వెల్లడించారు.

# తాగునీటి సమస్యపై కలెక్టర్ సమీక్ష



చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ఏప్రిల్ 3 : కుప్పం పట్టణంలోని తాగునీటి సమస్యపై కడ కార్యాలయంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ... కుప్పం నియోజకవర్గం లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలం రావడంతో కుప్పం నియోజకవర్గంలో నీటి సమస్య రాకుండా వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులకు తెలియజేశారు.

# బిజెపి జనసేన ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి

**- భరత జాతి ముద్దుబిడ్డ.. వీరత్వం, పరాక్రమానికి ప్రతీకగా భావించే ఛత్రపతి శివాజీ మహారాజా**

**- కన్న తల్లి దగ్గరే పరమత సహనం, మహిళల పట్ల గౌరవంగా ఉండటం నేర్చుకున్న శివాజీ మహారాజ్**

**- తన రాజ్యంలో లౌకికవాదాన్ని పాటించారు-:**

పాములపాడు మార్చి 3 పల్లె వెలుగు -: మండల కేంద్రమైన పాములపాడు లో బిజెపి జనసేన ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. మహారాజ్ చత్రపతి శివాజీ పటానికి పూలదండ వేసి ఆయన జీవిత చరిత్ర గురించి వివరించడం జరిగింది. ఈ సందరరేగా జనసేన నాయకులు రామ్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో గొప్ప యోధులు, సువరా?క్షరాలతో లిఖించబడిన పేర్లలో ఛత్రపతి శివాజీ పేరుకు ఎంతో ప్రత్యేకత ఉంది. ఆయన పేరు ఉంటే హిందూ మతం ఉత్సాహంతో ఉప్పొంగిపోతుంది. చిన్నతనంలోనే మొఘలుల దాడులలో హిందూ మతం అంతరించి పోతుందని, వారితో యుద్ధంలో ఓడిపోయి అందరూ చేతులెత్తేసిన వేళ శివాజీ మహారాజు మండే నిప్పు కణికలా దూసుకొచ్చాడు. మొగల్ రాజులతో ఎంతో వీరోచితంగా పోరాడాడు. అందుకే హిందూమతాన్ని కాపాడిన ఘనత ఒక్క మరాఠా మహారాజు శివాజీకే దక్కుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని ఆయన అన్నారు. బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ మాట్లాడుతూ క్రీస్తు శకం 1630లో ఫిబ్రవరి 19వ తేదీన మహారాష్ట్ర పూణే జిల్లాలో ఉన్న జనార్‌లోని శివనీర్ కోటలో జిజియాబాయ్, షహాజీ దంపతులకు శివాజీ జన్మించారు. ఆయన తల్లి క్షత్రియ వంశీయురాలు. శివాజీ పుట్టకముందే పుట్టిన వారంతా చనిపోవడంతో, ఆమె శివపార్వతులను పూజించగా శివాజీ క్షేమంగా ఉన్నాడు. దీంతో ఆయనకు శివాజీ అనే పేరు పెట్టారు. శివాజీ మహారాజు ముస్లిముల దురాక్రమణను వ్యతిరేకించినప్పటికీ, తన రాజ్యంలో లౌకికవాదాన్ని పాటించారు. అన్ని మతాల వారినీ సమానంగా ఆదరించారు. ఇతర మతాల వారిని కూడా గౌరవించారు.జూన్ 6, 1674న రాయ్‌గఢ్‌లో మరాఠాల రాజుగా పట్టాభిషేకం చేయబడ్డాడు. ఆయన ఛత్రపతి, శకకర్త, క్షత్రియ కులవంతులు మరియు హైందవ ధర్మోద్ధారక్ అనే బిరుదులను స్వీకరించాడని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇస్కాల మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.




# ప్రకృతి వ్యవసాయంపై పొదుపు సంఘాలకు అవగాహన కల్పించిన ఏవో .





పాములపాడు మార్చి 3పల్లె వెలుగు -పాములపాడు మండలం మహిళా సమాఖ్య- పాములపాడు మండల సమాఖ్య అధ్యక్షురాలు పుష్పావతమ్మ అధ్యక్షతన ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ సంఘం పాలకవర్గ ప్రతినిధులకు మరియు గ్రామ సంఘం వి. వో. ఏ లకు అగ్రికల్చర్ ఏవో- ఫనీశ్వర్ రెడ్డి, వెలుగు ఏపిఎం-ఏ. ఉమామహేశ్వరి లు ప్రక ృతి వ్యవసాయంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందరరేగా ఏవో- ఫనీశ్వర్ రెడ్డి, ఏపీఎం- ఉమామ హేశ్వరి, సంస్థ ప్రతినిధులు మాట్లా డుతూ ప్రక ృతి వ్యవసాయం ద్వారా కలిగే లాభాల గురించి మరియు సమావేశంలో “”విత్తన శుద్ధి” ఏ విధంగా చేయాలో ఐ సి ఆర్ పి ద్వారా ఒక డెమో చేసి చూపించడం జరిగింది. ఐకెపి ఎపిఎం- ఉమామహేశ్వరి మాట్లాడుతూ యాన్యువల్ క్రెడిట్ లైవ్లీ హుడ్ ఆక్షన్ ప్లాన్ “ గురించి యానిమేటర్ ద్వారా సంఘ సభ్యులకు జీవనోపాదుల ప్రణాళికలు చేయుటకు 6వ తేదీ నుండి లైవ్ యాప్ ద్వారా చేయించాలని తెలియజేయడం జరిగింది ఈ సమావేశానికి సీసీలు- వి.క ృషా?రెడ్డి, పి.సౌభాగ్యమ్మ, ఎం.నాగన్న, జి.వెంకటరాముడు మరియు అకౌంటెంట్ ఆదిలక్ష్మి, మండలంలోని వి.వో.ఏ లు-చెన్నయ్య, పొదుపు సంఘాల మహిళలు హాజరు కావడం జరిగినది.

# సీసీ కెమెరాల ఏర్పాటు పై ప్రజలకు అవగాహన

**దొంగతనాలను అరికట్టవచ్చు. శాంతి భద్రతలను పరిరక్షించడానికి సిసి కెమెరాలు ప్రాముఖ్యత చాలా అవసరం.**

**ఎస్సై. శరత్ కుమార్ రెడ్డి.**

నందికొట్కూరు ఏప్రిల్ 3 పల్లె వెలుగు ) గ్రామాల్లో శాంతిభద్రత పరిరక్షణే ధ్యేయంగా మరియు దొంగతనాలు, ఆ సాంఘిక కార్యక్రమాలను అరికట్టేందుకు ప్రజలు చైతన్యవంతులై సీసీ కెమెరా ఏర్పాటు చేసుకొనుటకు సహకరించి తోడ్పాటును అందించాలని మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలను ఎస్ఐ శరత్ కుమార్ రెడ్డి కోరారు. గురువారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో ఎస్ఐ శరత్ కుమార్ రెడ్డి తన సిబ్బందితో కలిసి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుపై వాటి ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, గ్రామంలో ప్రజల మధ్య ప్రశాంతమైన వాతావరణానికి భంగం కలిగించరాదని సూచనలు చేస్తూ కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవన్నారు . సీసీ కెమెరాలు ఏర్పాటు వల్ల గ్రామంలోని దొంగతనాల నివారణకు, అల్లరి ముకలు చేసే అసాంఘిక కార్యక్రమాల పట్ల చర్యల నిమిత్తం, గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాల ఏర్పాటు చాలా అవసరమని వాటి ఏర్పాటుకు తోడ్పాటునందిస్తూ సహకరించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ముచ్చుమరి పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ టిడిపి నాయకులు కుమ్మరి గోవిందు, మద్దిలేటి గౌడ్, కుమ్మరి లక్ష్మన్న మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ప్రముఖులు.



పాములపాడు మార్చి 3 (పల్లె వెలుగు :- పాములపాడు మండలంలోని, క ృషా?రావు పేట గ్రామ ఆకుల.శివశంకర్ తండ్రి ఆకుల.సుంకన్న నూతన గ ృహప్రవేశ కార్యక్రమంలో జిల్లా సీనియర్ జన సైనికుడు జనసేన రాము, సబ్ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్-ఎస్.షరాద్దీన్ అలి, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, జనసేన నాయకుడు జి.సాయి క ృష?, బిజెపి నాయకుడు ఏ. రామక ృష?, తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఆకుల.శివశంకర్ తండ్రి ఆకుల.సుంకన్న ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, కష్టపడి సంపాదించి మంచి ఇండ్లు కట్టుకోవాలి, మరియు పెళ్లి చేసుకుని సుఖంగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ లోకంలో యువత మంచి ప్రవర్తనతో పట్టుదల, క ృషితో ఏదైనా సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఆకుల.శివకుమార్ ఆకుల.శ్రీకాంత్, జనసేన కార్యకర్త బ్రహ్మయ్య, వైసిపి నాయకులు కేశవ గౌడ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన పాణ్య శాసనసభ్యురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి.




పల్లె వెలుగు గడివేముల, నంద్యాల జిల్లా గడివేముల,పాణ్యం నియోజకవర్గం సంబంధించిన వారికి ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా

సుమారుగా 16,38,071/- ల రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది.

గౌరు చరిత రెడ్డి గారి పంపిన లబ్ధిదారుల పేర్లు మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన చెక్కుల వివరాలు..

మిడుతూరు గోపాల్ రెడ్డి 1,17,365/-
బత్తుల మధు ప్రియ 1,77,729/-
హేత్విక రెడ్డి 74092/-
కుమ్మరి చిన్న బజారు 41,500/-
అవుకు శ్రీ చక్రదరుడు 66,900/-
చాకలి యశ్వంత్ 39262/-
జిల్లా వెంకటరమణ 27,219/-
వడ్ల శేషకుమారి 37,378/-
గోపిరెడ్డి రాధమ్మ 37,205/-
బోయ మద్దమ్మ 33,000/-
మొహమ్మద్ ఫజిల్ 2,93,630/-
కె సురేష్ 70,242/-
ఫలిష అఫ్జీన్ 55,133/-
బోయ రామక ృష? 74,038/-
వంగాల జయమ్మ 3,91,600/-
దేశవత్ నాగి బాయ్ 1,01,778/-

ఈ సంధరరేగా ఎమ్మెల్యే చరిత రెడ్డి మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ ముఖ్యమంత్రి సహయనిది నుండి ఇప్పటివరకు 16,38,071/- వచ్చాయని,లబ్ధిదారులకు అందజేశము అని పాణ్య%శీ% ఎమ్మెల్యే శ్రీమతి లిగౌరు చరిత రెడ్డిలిగారు తెలిపారు, ఈ కార్యక్రమంలో గడివేముల మండల టిడిపి నాయకులు వంగల శ్రీనివాస్ రెడ్డి సుదర్శన్ రెడ్డి,కరిమద్దల ఈశ్వర్ రెడ్డి,కత్తి శివారెడ్డి,మండల, మరియు పాణ్యం నియోజకవర్గ టిడిపి నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు..

# కర్నూల్ ఇందిరా గాంధి నగర్ నందు గల పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి



కర్నూలు పల్లె వెలుగు .......జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి గురువారం ఇందిరా గాంధి నగర్ నందు గల పట్టణ నిరాశ్రయుల వసతి గ ృహాన్ని తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబంధించిన రిజిస్టర్ లను మైంటైన్ చేయడం లేదని గుర్తించి అక్కడి నిర్వాహకురాలిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ ఉండే ప్రతిఒక్కరిని వారికి అందించే భోజన వసతి సదుపాయాలను, వైద్య సదుపాయల గురించి అడుగగా అక్కడ ఉండే వారు జడ్జి కి అక్కడి సౌకర్యాలు బాగా లేవని తెలిపారు. వారికీ వుండే చట్ట పరమైన హక్కుల గురించి వివరించారు. అనంతరం జడ్జి సంబధిత అధికారులతో మాట్లాడి అక్కడి సౌకర్యాలను మెరుగు పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గ ృహ నిర్వాహకురాలు శకుంతల తదితరులు పాల్గొనారు.

# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా.





కర్నూలు పల్లె వెలుగు✓... విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. అనుమానితులను విచారించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు .కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు .పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు.రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిది.

**ఎమ్మెల్యే గిత్త జయసూర్య.**



నందికొట్కూరు ఏప్రిల్ 3( పల్లె వెలుగు సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. గురువారం పట్టణానికి చెందిన క్రిందింటి జయన్న కు సీఎం సహాయ నిధి కింద మంజూరైన 36,600 చెక్కును ఎమ్మెల్యే గిత్త జయసూర్య లబ్ధిదారుల గ ృహానికి వెళ్లి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేను రజక సంఘం అధ్యక్షులు జయన్న పూలమాలలు వేసి శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి, కౌన్సిలర్స్ భాస్కర్ రెడ్డి, చిన్న రాజు, క్లస్టర్ ఇంచార్జి ముర్తు జవాలి,టిడిపి నాయకులు నిమ్మకాయల మోహన్, దిశెట్టి శ్రీనివాసులు, పి రమేష్, బ్రహ్మయ్య ఆచారి,జువ్వాజ్జి సుంకన్న గౌడ్ సేవా సమితి అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య.



నందికొట్కూరు ఏప్రిల్ 3( పల్లె వెలుగు బడుగు బలహీన వర్గాల ప్రజలకు సీఎం సహాయ నిధి మెరుగైన వైద్య చికిత్సల కోసం అపన్న హస్తం లా తోడ్పాటు అందిస్తుందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని వాల్మీకి నగర్ చెందిన పసుల శివ ప్రియకు సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కు ను ఎమ్మెల్యే గిత్త జయ సూర్య వారి స్వగ ృహామునకు వెళ్లి 1.41,662 రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందరరేగా వారు ఎమ్మెల్యేకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సురేంద్ర నాథ్ రెడ్డి, కౌన్సిలర్ చిన్న రాజు, భాస్కర్ రెడ్డి,టిడిపి నాయకులు ఎస్ఎండి జమీల్, మల్లికార్జున్రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, బ్రహ్మయ్య ఆచారి, పి రమేష్, తాటిపాడు అయ్యన్న, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పసుల శ్రీనివాస నాయుడు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, జరిమాన

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,**

విజయనగరం చీఫ్ బ్యూరో ఏప్రిల్ 3 పల్లె వెలుగు కొత్తవలస పోలీసు స్టేషన్ పరిధిలో 2022 సం.లో నమోదైన హత్య కేసులో నిందితుడు కొత్తవలస మండలం అప్పన్నదొర పాలెం పంచాయతీ జోడుమెరక గ్రామానికి చెందిన జోడి నాగరాజు (32 సం.లు)కు జీవిత ఖైదు, రూ.1000/- లు జరిమాన విధిస్తూ ఏప్రిల్ 3న డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ శ్రీ బి.కళ్యాణ్ చక్రవర్తి తీర్పు వెల్లడించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఏప్రిల్ 3న తెలిపారు. వివరాల్లోకి వెళ్లితే.. కొత్తవలస మండలం అప్పన్నదొరపాలెం పంచాయతీ జోడిమెరక గ్రామానికి చెందిన జోడీ నాగరాజు తన భార్య లక్ష్మీ కనిపించడం లేదని 2022 సం.లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తవలస పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారన్నారు. విచారణలో ఫిర్యాది/నిందితుడు అయిన జోడు నాగరాజు తన భార్య అయిన జోడు లక్ష్మీని హత్య చేసి, పెట్రోల్ పోసి కాల్చివేసి, తిరిగి తన భార్య అద ృశ్యం అయినట్లుగా ఫిర్యాదు చేసినట్లుగా నిర్ధారణ అయ్యిందన్నారు. నిందితుడిని, అతడికి సహకరించిన మౌనిక ను అప్పటి కొత్తవలస సిఐ బాలసూర్యారావు అరెస్టు చేసి రిమాండుకు తరలించి, కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారన్నారు. ఈ కేసులో నిందితుడి పై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసులు సాక్షులను ప్రవేశ పెట్టడంతో (%ూా%-1) జోడు నాగరాజు పై నేరారోపణలు రుజువు కాగా, %ూా%-2 మౌనికపై నేరారోపణలు రుజువు కాలేదన్నారు. ఈ కేసులో పోలీసు వారి తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శైలజ వాదనలు వినిపించారు. ప్రాసిక్యూషన్ సక్రమంగా జరిపించుటలో ప్రస్తుతం పని చేస్తున్న కొత్తవలస సిఐ సీహెచ్.షణ్ముఖ రావు ఆధ్వర్యంలో సి ఎంఎస్ ఎస్సై పి.ఈశ్వరరావు, కోర్టు కానిస్టేబుల్ ఎర్నినాయుడు సాక్షులను సకాలంలో ప్రవేశ పెట్టారన్నారు. నింది తుడికి శిక్ష పడడంలో క్రియాశీలకంగా పని చేసిన పోలీసు అధికారులు, ప్రాసిక్యూషన్ అధికారులను జిల్లా ఎస్పి వకుల్ జిందల్ అభినందించారు.



# మంత్రి నారా లోకేష్ ను కలిసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ..



ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 3 పల్లె వెలుగు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ యువనాయకుడు భూమా విఖ్యాత్ రెడ్డి లు గురువారం సాయంత్రం విజయవాడలోని మంత్రి నారా లోకేష్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా వారు ఆళ్లగడ్డ నియోజకవర్గంకు సంబంధించి అభివ ృద్ధి, తదితర విషయాలపై చర్చించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ఆళ్లగడ్డలో పరిశ్రమలను ఏర్పాటు చేసి యువత నిరుద్యోగ సమస్యను నివారించేందుకు చేయూత అందించాలని కోరారు.

# ఏసీబీకి చిక్కిన జిల్లా వైద్య శాఖ అధికారి



శ్రీకాకుళం చీఫ్ బ్యూరో ఏప్రిల్ 3 పల్లె వెలుగు రూ.20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం మెడికల్ లీవ్ లో ఉన్న సీనియర్ అసిస్టెంట్ కాంతమ్మకు రిపోస్టింగ్ ఇచ్చేందుకు లంచం అడిగినట్టు సమాచారలి ఏసీబీని ఆశ్రయించిన బాధితురాలు సీనియర్ అసిస్టెంట్ కాంతమ్మ డిఎం % డ% హెచ్ ఓ కార్యాలయంలోనే లంచం తీసుకుంటూ పట్టుబడ్డ జిల్లా వైద్యాధికారి బాల మురళీక ృష?, సీసీ సురేష్ కుమార్ వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి.

# ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికపై శిక్షణ

**ఆళ్లగడ్డ, ప్రతినిధిఏప్రిల్ 3 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలంలోని ఆర్. క ృషా?పురం గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో గురువారం వ్యవసాయ, అనుబంధ శాఖలు, వెలుగు శాఖల అధికారులతో ప్రక ృతి వ్యవసాయంపై మండల స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. గ్రామస్థాయిలో రైతుల సమాచారం మరియు రైతులకు పక ృతి వ్యవసాయ విధానంపై అవగాహన కల్పించేందుకు సిబ్బందికి అవగాహన కల్పించారు. నంద్యాల జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళీక ృష? మాట్లాడుతూ వ్యవసాయ శాఖ, వెలుగు శాఖ ప్రతినిధులు,ప్రక ృతి వ్యవహాయ సిబ్బందితో కలిపి సమన్వయంగా గ్రామస్థాయిలో రైతుల యొక్క పూర్తి సమాచారాన్ని సేకరించాలని ఆదేశించారు. అదేవిధంగా విత్తన గుళికలు వాటి ఉపయోగాలు గురించి అధికారులు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఆళ్లగడ్డ అసిస్టెంట్ డైరెక్టర్ రామ్మోహన్ రెడ్డి, ప్రక ృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నరేంద్ర రెడ్డి, ప్రాజెక్టు ఆఫీసర్ విజయ గోపాల్ , ఆళ్లగడ్డ ఏవో కిషోర్ కుమార్ రెడ్డి, కరీం



భాష,నాగేశ్వర్ రెడ్డి, రామాంజనేయరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకం నిర్వహణ పనులను పకడ్బందీగా చెయ్యాలి

## - జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి



**ఏలూరు: చీఫ్ బ్యూరో ఏప్రియల్3 పల్లె వెలుగు** గురువారం జిల్లా కలెక్టరేటు గౌతమి సమావేశ మందిరంలో శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకం నిర్వహణ పనులపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఏలూరు జిల్లాలో శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకం గోపాలపురం, పోలవరం, చింతలపూడి,కొవ్వూరు నాలుగు నియోజక వర్గాలలో 14 మండలాలు 158 గ్రామాల్లో 3.75 లక్షల జనాభాకు ఉపయోగపడే స్కీమ్ ను మండలాలు వారీగా ఆపరేషన్ మెయింటెన్స్ మీద జిల్లా కలెక్టరు సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలోని మెట్ట మండలాలలో ప్రజల దాహార్తిని తీరుస్తున్న శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకం నిర్వహణను పకడ్బందీగా చేయాలన్నారు. త్రాగునీటి సరఫరాలో ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని. త్రాగునీటి పథకాలకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు. జిల్లాలో నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులలో ఆర్ డబ్ల్యూ ఎస్ మరియు శ్రీ సత్యసాయి త్రాగునీటి నీటి పైపు లైన్లు వివరాలను ముందుగానే సంబంధిత రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లకు తెలియజేయాలని, రోడ్ల నిర్మాణ సమయంలో పైపులైన్లు దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్తు సిఇవో కె.భీమారావు, ఆర్డబ్ల్యూయస్ యస్ఇ జి.త్రినాథ్ బాబు,నీటిపారుదల శాఖ యస్ఇ పి.నాగార్జున రావు,జిల్లా పంచాయతీ శాఖ అధికారి కె.అనురాధ, ట్రాన్స్ కో యస్ఇ సాల్మన్ రాజు,ఆర్ %డ%బి శాఖ ఇఇ వై.వి.యస్.కిషోర్ బాబు, ప్రభ ృతులు పాల్గొన్నారు.

# రుస్తుం బాద లేస్ పార్కును ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**నరసాపురం: చీఫ్ బ్యూరో ఏప్రిల్ 3, పల్లె వెలుగు .** నరసాపురం లేస్ కు పూర్వవైభం తీసుకువచ్చే లక్ష్యంతో క ృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

గురువారం నరసాపురం మండలం రుస్తుంబాద లేస్ పార్కును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అకస్మిక సందర్శించారు. తొలుత లేసు అల్లికదారులతో మాట్లాడుతూ నిత్య వినియోగం, బహుమతిగా ఇచ్చేందుకు అనుకూలంగా ఉన్న లేసు ఉత్పత్తులను తయారుచేసి మార్కెటింగ్ను పెంచుకోవాలని సూచించారు. ప్రతి ఇంట్లోనూ లేసు అల్లికను తెచ్చి పెట్టుకునే అంత నైపుణ్యతను చూపించాలని తెలిపారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నరసాపురం లేసుకు వంద సంవత్సరాల చరిత్ర ఉందని, ఆనాటి నుండి డొమెస్టిక్ మార్కెటింగ్ బాగా ఉండేదని, నేడు క్షీణించడం జరిగిందన్నారు. నరసాపురం లేసు ద్వారా పూర్వవైభవం తెచ్చే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు. ఆధునిక కాలంలో హ్యాండీక్రాఫ్ట్ కళాఖండాలపై ప్రజలకు మక్కువ పెరుగుతుందని, అలాగే లేస్ ఉత్పత్తులకు కూడా మంచి రోజులు వస్తాయన్నారు. లేసు ఉత్పత్తుల్లో నాణ్యత, కలర్ కాంబినేషన్, నిత్యవసర ఉత్పత్తులపై ద ృష్టి సారించడం



జరిగిందని తెలిపారు. ఈ సందరరేలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, డి ఆర్ డి ఏ పిడి ఎమ్మెస్ఎస్ వేణుగోపాల్, లేస్ పార్క్ మేనేజర్ కుసుమ కుమారి, తదితరులు ఉన్నారు. .

# వివాహ వేడుకలో వైయస్సార్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి, విరుపాక్షి రెడ్డి



**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 3** నందవరం మండలంలో, ముగతి గ్రామంలో సుబ్బారెడ్డి కుమారుడు లక్ష్మన్న వివాహ మహోత్సవం హర్షాతిరేకంగా నిర్వహించబడింది. ఈ వేడుకలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి విరుపాక్షి రెడ్డి ప్రత్యేకంగా పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కొత్త దాంపత్య జీవితం ప్రేమ, ఆనందం, సంతోషాలతో నిండిపోవాలని" ఆకాంక్షించారు. నూతన దాంపత్య జీవితం సిరిసంపదలతో సాగేలా దేవుడిని ప్రార్థిస్తూ, వధూవరులకు హ ృదయపూర్వక శుభాకాంక్షలు.

# రొయ్యలు సాగు చేస్తున్నరైతుల గురించి ప్రొడక్టివిటీ తెలుసుకోవాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ కె రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం: చీఫ్ బ్యూరో ఏప్రిల్ 3, పల్లె వెలుగు** ఆక్వా సాగులో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై అవగాహన పెంచుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం రాత్రి కలెక్టరేట్ పి.జీ.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో మత్స్యశాఖపై సంబంధిత శాఖాధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి సమీక్షించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఆక్వా సాగులో రైతులు అనుసరిస్తున్న సాంకేతిక పద్ధతులు, వినియోగిస్తున్న నూతన యంత్రాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఆక్వా ఎక్స్ఛేంజ్,



కౌంట్ 366 సంస్థలు ఉపయోగిస్తున్న అదునాతన పరికరాలు అయిన పవర్ మాన్, స్టార్టర్స్ , ఆక్వా బోర్డ్స్ వాటి నిర్వహణ గురించి ఆసంస్థ ప్రతినిధులు జాయింట్ కలెక్టరుకు, మత్స్యశాఖ అధికారులకు వివరించారు. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ మత్స్యశాఖ అధికారులు ఆయా పరికరాలు వాడుతున్న రైతుల వివరాలు సేకరించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. అంతేకాకుండా బయోఫ్లాక్ పద్ధతిలో నర్సరీల ఏర్పాటు చేసుకొని రొయ్యలు సాగు చేస్తున్న రైతుల గురించి వారి యొక్క ప్రొడక్టివిటీ తెలుసు కోవాలన్నారు. క్షేత్రస్థాయిలో వాడుతున్న యంత్రాల గురించి వివరాలు సేకరించాలన్నారు. యంత్ర పరికరాల వాడటం వల్ల విద్యుత్ ఆదాపై జిల్లాలో పది మంది రైతులు మీద పరిశీలన చేసి రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఆక్వాసాగు విస్తీర?o 1,33,037 ఎకరాలుకు గాను 50,732 ఎకరాలు మాత్రమే ప్రభుత్వం ద్వారా రిజిస్టర్ అవడం, మిగిలిన సుమారు 80,000 ఎకరాలను మత్స్యశాఖ అధికారులు రిజిస్టర్ చేయించాలని ఆదేశించారు. ఆక్వా రైతులు వారి యొక్క చెరువులకు లైసెన్స్ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్.వి.ఎస్. ప్రసాద్, మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఎల్.ఎన్ .డి.రాజు, సిహెచ్. వెంకటేశ్వరరావు, మత్స్య శాఖ అభివ ృద్ధి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు

**జూపాడు బంగ్లా మార్చి 3 పల్లె వెలుగు** మండల పరిధిలోని తుడిచెర్ల గ్రామంలో శ్రీరామనవమి శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవం సందరరేగా ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఈనెల 7వ తేదీన సోమవారం నుండి రాష్ట్రస్థాయి "కేటగిరి " వ ృషభరాజముల పోటీలు నిర్వహించబడును. మొదటి బహుమతి రూ. 50,000 దాత బొంతుల పద్మనాభయ్య పారిశ్రామికవేత్త అండ్ బ్రదర్స్ రెండవ బహుమతి రూ. 40,000 దాత గుండు బాలమదిలేటి సర్పంచ్, ఆత్మకూరు సత్యనారాయణ శెట్టి మరియు నల్లబోతుల రాముడు టిడిపి బీసీ సెల్ ఆర్గనైజేరింగ్ సెక్రెటరీ, మూడవ బహుమతి రూ. 30,000 దాత కోట్ల గోపాల్, రెడ్డి దొడ్డి సుధాకర్, మాజీ సొసైటీ వైస్ చైర్మన్, సిలార్ సాబ్ వారి జ్ఞాపక కుమారుడు జమాల్, నాలుగవ బహుమతి రూ 20,000 దాత దొంతుల నరసింహుడు, మాజీ సొసైటీ చైర్మన్ చిన్న నరసింహుడు, రామక ృష?డు అండ్ నాగేశ్వరరావు, ఐదవ బహుమతి రూ. 10,000 లు దాత పేరం పెద్ద వెంకటయ్య గారి కుమారులు మోక్షేశ్వరయ్య, శ్రీనివాసులు, సర్వేశ్వర, ఆరవ బహుమతి రూ. 5,000 దాత మంచాలకట్ట వెంకటసుబ్బయ్య, పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ఇవ్వనున్నారని తెలిపారు. ముఖ్యఅతిథులు టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాంద్ర శివానందరెడ్డి, గిత్త జయ సూర్య ఎమ్మెల్యే నందికొట్కూర్ హాజరవుతారు. ఆసక్తిగలవారు ప్రవేశ రుసుము రూ. 600 చెల్లించాలన్నారు. సంప్రదించవలసిన సెల్ నెంబర్9849891875, దొడ్డి సుధాకర్, తుది నిర?యం న్యాయ నిరే?తులదే, బహుమతి రాని ప్రతి ఎడ్లజతకు కన్సోలేషన్ బహుమతిగా రూ మూడు వేల ఇవ్వబడును .

# పిక్స్టైల్ పార్కును పనులు ప్రారంభానికి ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 3** ఎమ్మిగనూరు బనవాసి దగ్గర టెక్స్ టైల్ పార్క్ ను సిద్ధం చేయడానికి ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి ఫ్యాషన్ డిజైనర్ శ్రీమతి చంద్రికరామ్ ని నీలకంఠేశ్వర స్వామి దేవస్థానం దర్శనానికి వచ్చిన సందరరేగా హెచ్ ఆర్ ఎఫ్ సి ఎ డి ఎం మాచా ని శివశంకర్ పూజలు జరించారు.ఇందులో 1 వార్డ్ ఇంచార్జ్ ఎం వి రాజు,టౌన్ బ్యాంకు వైస్ చైర్మన్ బండ నరసప్ప,కామర్తి మిన్నప్ప,ఈరన్న,జనసేన నవీన్ మరియు పూజారి రవి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి -నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 03 . పల్లె వెలుగు :**గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో ఏప్రిల్ 10 వ తేదీ స్థానిక బొమ్మల సత్రం గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నందు జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు.ఈ సందరరేగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి , ప్లేస్మెంట్ ఆఫీసర్ సుబ్బన్న , స్కిల్ హబ్ కోఆర్డినేటర్ మస్తాన్ వలి , టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, 36వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతి , హుస్సేన్ తో కలిసి నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పోస్టర్లను రిలీజ్ చేశారు .ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు . 14 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొనబోతున్నాయని . దాదాపు 589 ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు . నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు . 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు . ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందరరేగా తెలియజేశారు.

# ఎస్ టి ఎస్ సి బి సి వర్గాలు చెందిన ఇల్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసుకోవాలి :చదలవాడ నాగరాణి



**మొగల్తూరు: చీప్ బ్యూరో ఏప్రిల్ 3,** ఎస్టీ, ఎస్సీ బీసీ వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న అదనపు ప్రయోజనంతో ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి లబ్ధిదారులకు తెలిపారు.గురువారం మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గేదెల వంపు హౌసింగ్ కాలనీ ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా పరిశీలించారు. ఈ సందరరేగా లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 10, 2024 నాటికి ఇళ్ల నిర్మాణాలు వివిధ దశలలో ఉన్న ఎస్సీ, బీసీ వర్గాలకు రూ.50 వేలు, ఎస్టి లకు రూ.75 వేలు అదనంగా ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని, ఆయా మొత్తాలను వినియోగించుకుని ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసుకోవాలన్నారు. ఈ సందరరేలో కాలనీవాసులు రోడ్లు, డ్రైన్లు లేక ఇబ్బంది పడుతున్నామని కలెక్టర్ ద ృష్టికి తీసుకురాగా, సీసీ రోడ్స్, డ్రైన్ల నిర్మాణాలకు ప్రతిపాదనలను పంపడం జరిగిందని, త్వరలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందరరేలో ఆర్డీవో దాసిరాజు, జిల్లా గ ృహ నిర్మాణశాఖ అధికారి జి పిచ్చయ్య, తహసిల్దార్ కే రాజా కిషోర్, ఎంపీడీవో సిహెచ్ త్రిశూల పాణి, తదితరులు ఉన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎన్ఎండి ఫిరోజ్




**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 03 . పల్లె వెలుగు :**పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. నంద్యాల టిడిపి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు లక్ష రూపాయల (పక్కిరి కొత్తూరు 25,000 , చెన్నారెడ్డి 53,333 , కిషోర్ 23,400) సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఫిరోజ్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ..




# న్యాయవాదుల ఎన్నికల షెడ్యూల్ విడుదల

**నంద్యాల (వ్యవసాయం) పల్లె వెలుగు** :నంద్యాల బార్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఎన్నికల నియమావళి కమిటీ సభ్యులు రామక ృష?య్య, తాళంకి వెంకటప్రసాద్, సుధాంసుమౌళి రెడ్డి లు న్యాయవాదుల ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేశారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ 2025-26 సం బార్ అసోసియేషన్ ఎన్నికల తేదిలను ప్రకటించారు.ఈనెల 7తేదీ న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని,8తేదీన అభ్యర్థుల పత్రాలని పరిశీలించడం జరుగుతుంది అని,9 తేదీన అభ్యర్థుల విత్ డ్రాయల్ కార్యక్రమం ,9వ తేదీన అభ్యర్థుల ఫైనల్ లిస్టు ప్రకటించడం జరుగుతుంది అన్నారు.11వ తేదీ న ఎన్నికలు ఉదయం 9గంటలకు ప్రారంభమవుతాయిని అదే రోజు కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను వెల్లడిస్తాం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లొ రఘుప్రకాష్ శ్రీను వాసులు మహిళా ప్రతినిధి షేక్ షన్ను తిరుపాలు పాల్గొన్నారు

# బిసి లోన్ల అర్హుల జాబితాను వెంటనే బ్యాంకులకు పంపాలి

## ఎంపిడిఓ లకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశం

**ఏలూరు చీఫ్ బ్యూరో , ఏప్రిల్, 3 : పల్లె వెలుగు** జిల్లాలో స్వయం ఉపాధి పథకాల ఏర్పాటుకు రుణాల కోసం వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులు, కాపు కార్పొరేషన్ ద్వారా యువత చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితాను రుణాల మంజూరు కోసం వెంటనే బ్యాంకులకు పంపాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఎంపిడిఓ లను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి గురువారం ఎంపిడిఓ లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ స్వయం ఉపాధి పథకాల నిమిత్తం వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా వెనుకబడిన వారు, కాపు కార్పొరేషన్, తదితర పథకాల ద్వారా జిల్లాలో 30 వేల 436 మంది యువత మార్చి , 25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. అందిన దరఖాస్తులను బ్యాంకర్ల తో కలిసి పరిశీలించి, జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు అర్హులైన వారి జాబితాను వెంటనే బ్యాంకర్లకు పంపి రుణాలు మంజూరయ్యేలా చూడాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. బ్యాంకర్ల నుండి వెంటనే రుణాలు మంజూరుకు చర్యలు తీసుకుని, స్వయం ఉపాధి యూనిట్లను లబ్ధిదారులు ఏర్పాటుచేసుకునేలా వారికి అవసరమైన సహాయ సహకారాలను అందించాలని కలెక్టర్ ఆదేశించారు. రుణాల మంజూరులో బ్యాంకర్ల నుండి ఏమైనా సమస్య ఏర్పడితే వెంటనే ఎల్డిఎమ్ ద ృష్టికి



తీసుకువచ్చి పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను, అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బిసి. కార్పొరేషన్ ఈడీ పుష్పలత, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి నాగరాణి, డిపిఓ అనురాధ, ఎల్డిఎమ్ నీలాద్రి, ప్రభ ృతులు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే పోలీసులు. సిఐ సుబ్రహ్మణ్యం



**జూపాడుబంగ్లా మార్చి 3 పల్లె వెలుగు )** ప్రజలను రక్షించేందుకే పోలీసులు ఉన్నారని ఎటువంటి అసంఘటనలు జరిగిన వెంటనే సహకరించి సమాచారం అందించాలని సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. మండల పరిధిలోని భాస్కరపురం గ్రామంలో ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామసభ కార్యక్రమాన్ని ఎస్ఐ. ఎస్. లక్ష్మీనారాయణ తో కలిసి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న పోలీసుల ద ృష్టికి తీసుకువస్తే సమస్యను సానుకూలంగా పరిష్కరిస్తామని వెల్లడించారు. ఫోన్ల ద్వారా వచ్చే మోసపూరిత సందేశాలకు లోను కాకుండా ఉపయోగించి మోసగాళ్ల నుంచి తెలివిగా బయటపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దూరు సోమన్న, టిడిపి నాయకులుమద్దూరు సంజన, శ్రీనివాసులు, గజ్జల శేఖర్, వీరస్వామి, గొల్ల శివ చిన్నయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఐ.భీమవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణరాజు

**ఆకివీడు చీఫ్ బ్యూరో : ఏప్రిల్ 3. పల్లె వెలుగు** కూటమి ప్రభుత్వంలో రైతులు ఆనందంగా ఉన్నారని రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామక ృష?రాజు అన్నారు గురువారం ఆకివీడు మండలంలోని ఐ.భీమవరం గ్రామం రైతు సేవా కేంద్రం వద్ద రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ క ృష? రాజు ధాన్యం కొనుగోలు కేంద్రమును ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధాన్యం లోడు వాహనమును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ రఘురామ క ృష?ంరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులు ఆనందంగా ఉన్నారని అన్నారు. రైతుకు నచ్చిన మిల్లుకు ధాన్యం రవాణా చేసుకోవచ్చని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా కూటమి ప్రభుత్వంలో రైతులు మిల్లుకు ధాన్యము తోలిన కొన్ని గంటల లోపే రైతుల ఖాతాల్లో డబ్బుల జమ అవడం జరుగుతుందని అన్నారు. విద్య, వైద్య పరంగా ఆదర్శంగా ఉండి నియోజకవర్గమును అభివ ృద్ధి చేస్తానని అన్నారు. జల కాలుష్యం వల్ల చాలామంది క్యాన్సర్ బారిన పడుతున్నారని వైద్య నిపుణులు చెబుతున్నారు అన్నారు. మురుగు నీరును పంట కాలువలోకి కలవకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గ్రామ పంచాయితీలు రోడ్ల పక్కన, కాలువ గట్లుపై చెత్తను వేయకుండా ఒక చోట వేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్య, వైద్య భద్రత అంశాలకు తాను తొలి ప్రాధాన్యతను ఇస్తానన్నారు. నియోజకవర్గంలో భద్రతా చర్యలలో భాగంగా స్వఛ్ఛంద సంస్థలు, దాతలు, సహకారంతో సీ. సీ కెమెరాలు ఏర్పాటు చేయటం జరిగిందని డిప్యూటీ స్పీకర్ రఘు రామ క ృష?ంరాజు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2024-25 సంవత్సరం రబీ సాగు సంబంధించిన ధాన్యము రైతు సేవా కేంద్రాల ద్వారా అమ్ముకొనుటకు వాట్సప్ ప్రక్రియను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎం సి యు 1121 పూరి రకం కర్ర పచ్చి మీద ఉండగా 125 రోజులకు కోత కోయాలన్నారు. మచూరి 17 శాతం ఉండేలా చూసుకుని రైతు సేవా కేంద్రలకి తీసుకుని రావాలని సూచించారు. రైతుకు ఇష్టమైన మిల్లుకు ధాన్యం తోలుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. మిల్లు నుండి తీసుకువచ్చిన గోనె సంచులను పరిశీలించాలని అన్నారు. డ్యామేజులు ఉన్న సంచులను ఏ మిల్లు నుండి తీసుకువచ్చారు అదే మిల్లుకు ఆలస్యం చేయకుండా తిరిగి ఇవ్వాలని అన్నారు. రైతు సేవ కేంద్రాలకు వచ్చే గోని సంచులను ఏ మిల్లు నుండి తీసుకువచ్చేది ముందే గానే నిర?యించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కె .ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా సివిల్ సప్లై డిస్టిక్ మేనేజర్ టి.శివరామ ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, డి సి ఓ ఎం నాగరాజు, ఏడిఏ కే శ్రీనివాస్, తాసిల్దార్ వెంకటేష్, ఎం ఏ ఓ ప్రియాంక, ఎంపీపీ కటారి జయలక్ష్మి, గ్రామ సర్పంచ్ సామ్రాజ్యం, కనుమూరి అబ్బాయి రాజు, మోటుపల్లి ప్రసాద్, రెవిన్యూ, వ్యవసాయ



శాఖ సిబ్బంది రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మహానంది పుణ్యక్షేత్రంలో ప్రముఖులు పూజలు



**మహానంది ఏప్రిల్ 03 పల్లె వెలుగు–** మహానంది పుణ్యక్షేత్రంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ జి.ఎస్.రావు,తెలంగాణ జిల్లా జడ్జి పట్టాభిరామ్ దంపతులు పూజలు నిర్వహించారు.గురువారం క్షేత్రానికి వచ్చిన వీరికి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.వారు స్వామి అమ్మవార్లకు అభిషేకం,కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు.పూజలు అనంతరం టెంపుల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించగా,వేదపండితులు వేద ఆశీర్వచనాలు చేసి,తీర్థప్రసాదాలు అందజేశారు.

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం నంద్యాల ప్రధాన సెంటర్లో ఏర్పాటు చేయకపోతే త్వరలోనే రిలే నిరాహార దీక్షలు చేపడుతాం బీసీ ,ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ, విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలుగా డిమాండ్

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ప్రతినిధి:** ఈ సందర్భంగా మాదిగ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బా యికాటి బెనర్జీ మాదిగ,,, వంకిరి. రామచంద్రుడు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి నంద్యాల నడిబొడ్డులో ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం ఏర్పాటు చేయాలని




విద్యార్థి యువజన ప్రజా సంఘాలుగా మేము ఎన్నో ధర్నాలు వినతిపత్రాలు రాస్తారోకలు నిరాహార దీక్షలు చేయడం జరిగింది కానీ అధికారులు ప్రజాప్రతినిధులు అలసత్వం వహిస్తున్నారు ప్రజా సంఘాలుగా మా విన్నపము ఏప్రిల్ 14 తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి లోపు విగ్రహము ఏర్పాటు చేయకపోతే రిలే నిరాహారదీక్షలు చేపడతామని హెచ్చరిక తెలియజేస్తున్నాము ఇట్లు ప్రజా సంఘాలు

# అకాల వర్షంతో వరి రైతులకు తీవ్ర నష్టం

**మహానంది ఏప్రిల్ 03 పల్లె వెలుగు–** మహానంది మండలంలో గురువారం సాయంత్రం అకాల వర్షం,వీచిన పెనుగాలులు వల్ల వరి పంటలకు నష్టం వాటిల్లింది.మహానంది మండలంలోని పలు గ్రామాల్లో,బొల్లవరం పరిధిలోని కేసి కెనాల్,బావుల కింద వేసిన వరి పంట నేలకు వరగడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తుంది.20 రోజుల్లోపు పంట చేతికి వస్తుందని ఆశగా ఎదురు చూస్తున్న అన్నదాత ఆశలు ఆవిరి అయ్యాయి.కొన్ని పంట పొలాలు పాలు పోసుకునే దశలో ఉండగా మరికొన్ని కోత దశలో ఉన్నట్లు రైతులు



పేర్కొన్నారు.కౌలుకు తీసుకున్న రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.గత ఖరీఫ్ సీజన్లో కూడా పెను గాలుల వల్ల వరి పంట బండి ఆత్మకూరు,మహానంది మండలంలో దెబ్బతిన్న నేటికి కూడా రైతులకు ఎలాంటి నష్టపరిహారం అందలేదని రైతులు పేర్కొంటున్నారు.శుక్రవారం ఉదయానికి కానీ ఎంత పంట నష్టం జరిగింది అనేది తెలుస్తుందని రైతులు పేర్కొంటున్నారు.ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

# గ్రామ వ్యవసాయ ఉద్యానవన సహాయకుల సమీక్ష సమావేశం

**ఆళ్లగడ్డ(చాగలమర్రి ) ప్రతినిధి ఏప్రిల్ 3** చాగలమర్రి మండలంలోని చాగలమర్రి 3 వ రైతు సేవా కేంద్రం నందు జిల్లా వ్యవసాయ అధికారి వై.మురళి క ృష? ఆళ్ళగడ్డ సహాయ వ్యవసాయ సంచాలకులు రామ్మోహన్ రెడ్డి ప్రక ృతి వ్యవసాయ విభాగం డి.పి.ఎం నరేంద్రా రెడ్డి స్థానిక మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి ఆద్వర్యంలో చాగలమర్రి మండలంలోని గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలంలో రైతు విశిష్ట సంఖ్య నమోదు ఇప్పటికి 66 శాతం మాత్రమే పూర్తి అయిందని రైతులకు పూర్తి అవగాహన కల్పించి రెండు రోజులలో 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు విశిష్ట సంఖ్య వల్ల ప్రభుత్వం నుండి వచ్చే అన్నదాత సుఖీభవ, పి.ఎం.కిసాన్, పంట భీమ, పంట నష్ట పరిహారం వంటి పథకాలు పొందాలంటే తప్పకుండా ప్రతి రైతు తమ పొలం కలిగిన రైతు సేవా కేంద్రమును సంప్రదించి నమోదు చేసుకోవాలని లేకుంటే ప్రభుత్వ పథకాలు వర్తించవని తెలిపారు. కావున రైతు విశిష్ట సంఖ్య యొక్క ప్రాధాన్యత తెలుసుకొని తప్పక నమోదు చేసుకోవాలని దీనికి సంబంధించి రైతు సేవా కేంద్ర సిబ్బంది గ్రామాలలో అవగాహన కల్పించాలని తెలిపారు.



# మాజీ కౌన్సిలర్ శివశంకర్ యాదవ్ ని పరామర్శించిన ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 04 .పల్లె వెలుగు :**నంద్యాల స్థానిక నూనెపల్లె లో నివాసం ఉంటున్న మాజీ కౌన్సిలర్ శివశంకర్ యాదవ్ ను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది రోజుల కిందట వైయస్సార్ నగర్ లో ప్రమాదవశాత్తు కిందపడి చేయి ఫ్రాక్చర్ కావడంతో ఈ విషయం తెలుసుకున్న ఎన్ఎండి ఫిరోజ్ ఈరోజు వారి ఇంటికి వెళ్లి శివశంకర్ యాదవ్ ని పరామర్శించి వారు త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నామని తెలిపారు .ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు జిల్లెల్ల శ్రీరాములు , ఏవిఆర్ ప్రసాద్ , మాజీ కౌన్సిలర్లు అజ్మీర్ , మంజుల సుబ్బరాయుడు , వడ్డే జనార్ధన్ , కామిని మల్లికార్జున , గుద్దేటి వెంకటేశ్వర్లు , జెపి , తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు

**శ్రీశైలం ఏప్రిల్ 3 పల్లె వెలుగు** లోకకల్యాణంకోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని త్రిఫలవ ృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామ ృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విషు?, మహేశ్వరులు



ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవ ృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వ ృక్షానికి దత్తాత్రేయ వ ృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజనగరములో న ృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. న ృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, న ృసింహసరస్వతీస్వామి అద ృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర?యించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే న ృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చోని, క ృషా?నదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అద ృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

# కడపను డయేరియా డయేరియా రహిత జిల్లాగా మార్చాలి...!

### జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

### ఏప్రిల్ 15 నుండి డయేరియా నియంత్రణపై జిల్లా వ్యాప్తంగా క్యాంపెయిన్ నిర్వహణ

**కడప, చీఫ్ బ్యూరో ఏప్రిల్ 3 : పల్లె వెలుగు** వైఎస్ఆర్ జిల్లాకు డయేరియా రహిత, ఆరోగ్యసహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక ద



ృష్టి సారించాలని జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలు నుంచి... ఏప్రిల్ 15 నుండి డయేరియా (అతిసార) నియంత్రణ క్యాంపెన్ పై.. జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ విస్త ృతంగా చేపట్టి విజయవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీతో.. నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడా అతిసార కేసులు వ్యాప్తి చెందకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు మైక్రో ప్లాన్ అమలు చేయాలన్నారు. జిల్లాలో అతిసార కేసుల వ్యాప్తి అరికట్టేందుకు కమ్యూనికేషన్ స్ట్రాటజీ/మానిటరింగ్ మెకానిజం అత్యంత ముఖ్యంగా అమలు చేయాలన్నారు. ఈ విషయమై వర్క్‌షాప్ నిర్వహించాలని, డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించి.. ఆశా వర్కర్ ల ద్వారా తక్కువ బరువున్న చిన్నారులకు జింక్ ప్యాకెట్లను అందించాలన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున ఐఈసి యాక్టివిటీలను చేపట్టాలన్నారు. అన్ని మున్సిపాలిటీలు, పంచాయతీల్లో పారిశుధ్య పరిరక్షణా చర్యలు చేపట్టేందుకు పబ్లిక్ హెల్త్, మున్సిపాలిటీ అధికారులు, గ్రామీణ నీటిసరఫరా అధికారులు ప్రత్యేక ద ృష్టి సారించాలన్నారు. ఆరోగ్య శాఖ సహకారంతో స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు అంగన్‌వాడీలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు/జింక్ కార్నర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. చిన్నారుల్లో గ్రోత్ మానిటరింగ్ నిర్వహించడంపై అంగన్‌వాడీ వర్కర్లకు శిక్షణ ఇవ్వడం మరియు తక్కువ బరువున్న పిల్లలకు పోషకాహారం అందించడం చేయాలన్నారు. ఎక్కడా అతిసార, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా అనుబంధ శాఖల అధికారులు ప్రత్యేక ద ృష్టి సారించి పకడ్బందీగా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం క్యాంపెయిన్ కు సంబంధించిన గాడ్ పత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో.. డిఎంహెచ్ఓ డా. నాగరాజు, ఇంచార్జ్ డిపివో ఖాదర్ బాషా, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. రమాదేవి, ఎపిడమాలజిస్ట్ ఖాజా మోహిద్దీన్, ఐఎంఏ వైద్యులు, డిఆర్డీఏ, ఐసిడిఎస్, పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డబ్ల్యు ఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# టి.డి.ఆర్. బాండ్ల జారీకి నేడు స్పెషల్ డ్రైవ్

## కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ మూడో పల్లె వెలుగు** టీడీఆర్ బాండ్ల జారీ కోసం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని కమిషనర్ ఎన్.మౌర్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణంలో భాగంగా స్థలాలు కోల్పోయిన వారికి టీడీఆర్ బాండ్లను త్వరితగతిన జారీ చేసేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి కార్యాలయంలో స్పెషల్ డ్రైవ్ లో నిర్వహిస్తారని తెలిపారు. ఈ డ్రైవ్ నందు టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత, అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసులు పాల్గొని, టీడీఆర్ బాండ్ల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేయించడం, ఇతర సమస్యలు పరిష్కరించడం వంటివి చేస్తారని తెలిపారు. ముఖ్యంగా వాలిడేషన్ చేయించుకునే వారు ఆధార్ కార్డు, పాన్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని తెలిపారు, ఆన్లైన్ ఎండార్స్మెంట్ ఇచ్చిన వారు, షార్ట్ ఫాల్ ఇచ్చిన వారు రావాలని తెలిపారు. టీడీఆర్ బాండ్లు పొందాల్సిన వారు స్పెషల్ డ్రైవ్ కు తగిన డాక్యుమెంట్లతో హాజరుకావాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఈనెల 6 నుండి దత్తాత్రేయ ఆశ్రమంలో శ్రీ గాయత్రి సప్తహ.

### దత్త పీఠం శ్రీ గురు సిద్దేశ్వర స్వామీజీ



**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 03:**మండల పరిధిలోని హేమవతి గ్రామంలో వెలసిన శ్రీ దత్తాత్రేయ ఆశ్రమంలో ఏడు రోజులపాటు గాయత్రీ సప్తహ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆశ్రమం పీఠాధిపతులు దత్త పీఠం శ్రీ గురు సిద్దేశ్వర స్వామీజీ తెలిపారు. ఆశ్రమంలో ఈ నెల 6న ఆదివారం నుండి 12వ తేదీ వరకు కళశ స్థాపన,ధ్వజారోహణ, దేవుళ్లకు ఉదయం అభిషేకం, కుంకుమార్చన, విషు? సహస్ర నామ పారాయణం, లలిత సహస్రనామ పారాయణం, పుష్ప అలంకరణ, ప్రత్యేక పూజలు, మహా మంగళారతులు, తీర్థ ప్రసాద వినియోగం మరియు భజన, సత్సంగం తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని స్వామీజీ తెలిపారు. ఈ సందర్భంగా ఏడు రోజులపాటు విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమాలను కరా?టక రాష్ట్రం సిరా శిరిడి సాయిబాబా దేవాలయం మాతాజీ వారి ఆధ్వర్యంలో జరుగుతుంది. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ గాయత్రీ క ృపకు మరియు దత్తాత్రేయ క ృపకు పాత్రులు కావలసిందిగానని ఆశ్రమం దత్త పీఠం శ్రీ గురు సిద్దేశ్వర స్వామీజీ కోరారు.

## కొణిదల నాగబాబు ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం

### శుభాకాంక్షలు తెలిపిన జనసేన మండల అధ్యక్షుడు నవీన్ కుమార్



**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ ఏప్రిల్ 03:**జనసేన పార్టీ తరపున ఎమ్మెల్సీగా ఎన్నికైన కొణిదెల నాగబాబు బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మడకశిర నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త టి.రంగస్వామి ఆదేశాల మేరకు అమరాపురం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు నవీన్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతిత్వరలోనే మిమ్ములను కూటమి ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్ర మంత్రిగా చూడాలనేది మా మెగా అభిమానుల కోరిక అన్నారు. రాష్ట్రాభివ ృద్ధిలో భాగం కావాలని, ప్రజాసేవలో తరించాలని మనసారా కోరుకుంటూ,ఆ ఆనందక్షణాల కోసం ఎదురుచూస్తున్నామని తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు శతకోటి వందనాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అలానే పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను తగిన గుర్తింపు ఇచ్చి తగిన గౌరవం ఇవ్వాలని తెలియజేశారు.

## నందవరం నూతన ఎస్సై ఎం ,కేశవ్



**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 3** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలంలో నందవరం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎం, కేశవ్ ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా అరాచకాలు జరిగితే నాకు ఫోన్ ద్వారా తెలపాలని వారు అన్నారు అలాగే గ్రామాల్లో ఎక్కడైనా మసీదు , చర్చిల , గుడి దగ్గర గుంపులు గుంపులుగా ఉంటే వారి పైన ప్రత్యేక ద ృష్టి పెడతామని ఆయన మాట్లాడారు

## షాట్‌సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధం

### సర్వం కోల్పోయిన బాధితులు,3 లక్షల మేర ఆస్తి నష్టం



**మహానంది, ఏప్రిల్ 03పల్లె వెలుగు** ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధమైన సంఘటన గురువారం మహానంది మండలం ఆంజనేయకొట్టాల గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామవాసి నిరుపేద దళితుడైన మౌలాలి రెక్కడుతేగాని డొక్కాడని పరిస్థితి,మౌలాలి నివాసం ఉండే గుడిసెలో రాత్రి 8.30 గంటల మధ్య ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ అయి నిప్పు అంటుకుంది.ఈ సంగతి గమనించిన చుట్టుపక్కల వాసులు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేక మంటలు భారీగా ఎగిసిపడ్డాయి.ఈ ప్రమాదంలో గుడిసె పూర్తిగా దగ్ధమైంది.దాదాపు 3 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు, బియ్యం,సామాన్లు, బట్టలు కాలి పోయాయని బాదితులు వాపోతున్నారు.మౌలాలికి చిన్న పిల్లలైన ఒక కుమారుడు,ఇద్దరు ఆడపిల్లలు సంతానం అని,బాధిత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నూతన గ ృహ ప్రవేశానికి మండల టిడిపి నాయకులు దేశాయ్ గురు రాజ్

**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 3** నందవరం పోలిస్ స్టేషను లో పనిచేస్తున్న పోలిస్ రాజు నూతన గ ృహప్రవేశానికి హజరైన టిడిపి మండల నాయకులు దేశాయ్ గురురాజ్ , ఈ కార్యక్రమానికి పోలీసులు వీరేష్, దేశాయ్ యూత్ అద్యక్షులు సాదిక్, డానియల్, సలీం,అబ్దుల్ మరియు శ్రీను దేశాయ్ యూత్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## శీర్షిక. ఆమె పాదాలు.



ఆమె పాదాలు
తామర పూరేకు లామె పాదములు,
మెత్తని స్పర్శలో సౌందర్య రాగములు,
నడకలో స్వరమై జలతారు వీణలు,
ప్రతి అడుగూ పాడే ప్రేమ గీతములు.
మలయమారుత పవనాల స్వఛతేలు,
ఆమె సన్నిధిలో సుగంధ లీలలు,
భూమిని తాకిన చల్లని కల్పనలు,
ఆమె పాదములే స ృష్టి సౌరభములు.
సముద్ర తీరంలా సౌమ్య లయలు,
చందన గాలిలా సున్నిత శీలలు,
పుష్ప వనంలో పరిమళ జీవనలు,
ఆమె పాదాలే అమ ృత ధారలు.
బిడ్డను గరరేలో మోస్తూ,
పుడమికి ప్రణమిల్లుతున్న పాదాలు.
రాము కోలా.దెందుకూరు.
ఖమ్మం.9849001201.

హామీ పత్రం. ఆమె పాదాలు అను పద్యం నా స్వీయ రచన అనువాదం అనుకరణ కాదని ఎవరి రచనకు నకలు కాదనీ హ ృదయ పూర్వక హామీ ఇస్తున్నాను.

## ఎస్సీ భూములకు హద్దులు, రాస్తా చూపాలి తహసిల్దార్ శేషా కి రిప్రెజెంటేషన్ సమర్పించారు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగ ఏప్రిల్ 3** ఈ సందర్భంగా ప్రజా సంఘ నాయకులు రామతీర్థం అమరేష్, మాల నరసప్ప, సుమాల చార్లెస్, ప్రసన్నకుమార్ లు మాట్లాడుతూ సుమారుగా మూడు సంవత్సరాల నుండి పార్లపల్లి దళితుల భూములకు సంబంధిత అధికారులు రస్తా చూపకుండా అదేవిధంగా గువ్వలదొడ్డి గ్రామానికి చెందిన పెత్తందారుల కులాలైన కురువ, ఈడిగ కులస్తులు వీరు భూమిని ఆక్రమించుకుంటే ఇంతవరకు హద్దులు చూపకపోవడం చాలా దారుణం అన్నారు, తక్షణమే ఎమ్మార్వో చొరవ తీసుకొని దళితుల భూములకు రస్తా, హద్దులు చూపించాలని మాట్లాడారు లేనిపక్షంలో బాధితులకు అండగా నిలబడి ఉద్యమాలను ఉద ృతం చేస్తామని హెచ్చరించారు. ఎమ్మార్వో శేషా ఫణి స్పందిస్తూ తక్షణమే సంబంధిత సమస్య పట్ల ఎంక్వయిరీ చేయించి న్యాయం చేస్తామని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ నాయకులు మునెప్ప, మల్లేష్, దినకర్ పార్లపల్లి గ్రామం ఎస్సీ బాధితులు గిడ్డన్న, దేవదానం, జయరాజు, బాబు ,షద్రక్ ,పెద్ద నాగేష్, నడిపి నాగేష్, నాగేష్ చిన్న నాగేష్ లు పాల్గొన్నారు.

## రాష్టానికి విభజన వల్ల రావాల్చిన నిధులు విడుదల అయ్యేలా చూడండి



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 04 .పల్లె వెలుగు ):**ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో గురువారం కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాద పూర్వకంగా కలిసి, విభజన చట్టంలోని సమస్యలు త్వరగా పరిష్కరించాలని, రాష్ట్రానికి విభజన వల్ల రావాల్చిన నిధులు విడుదల అయ్యేలా చూడాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ను కోరారు.

## అవొపా మహిళ విభాగ్ ఆధ్వర్యంలో మునిసిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు పాదరక్షల పంపిణీ:-




**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 3 పల్లె వెలుగు** స్థానిక అవొపా సేవాసదన్లో ఆళ్లగడ్డ మున్సిపాలిటీ లో పనిచేస్తున్న 35 మంది పారిశుద్ధ మహిళ కార్మికులకు సుమారు రూ 6వేల రూపాయల విలువగల పాదరక్షలు పంపిణీ చేశారు. కొప్పురపు పద్మనాభ జ్ఞాపకార్థము సతీమణి శ్రీదేవి (కడప వాస్తవ్యులు) ఈ కార్యక్రమమునకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆవోపా మహిళ విభాగ్ అధ్యక్షురాలు సుజాత మాట్లాడుతూ వర్ధంతి సందర్భంగా మున్సిపాలిటీ మహిళ పారిశుద్ధ కార్మికులకు వేసవికాలం పురస్కరించుకొని పాదరక్షలు అందచేసినందుకు దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళాఅవొపా సభ్యులు గంగిశెట్టి పద్మజవల్లి, టంగుటూరు సునంద, ఆకుతోట కాత్యాయని మరియు ఇతర మహిళ అవోపా సభ్యులు హాజరయ్యారు మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతలో పాలుపంచుకుంటున్న మా కార్మికులకు సహాయం చేసినందుకు అవొపా మహిళా విభాగం వారిని అభినందించారు

## ఖాళీ స్థలాల్లో చెత్త వేస్తే జరిమానాలు విధించండి.

### కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 3 పల్లె వెలుగు** నగరంలోని ఖాళీ స్థలాలలో చెత్త వేసినా, శు భ్రంగా ఉంచుకోకపోయినా జరిమానాలు విధించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం 14, 17 వార్డుల్లో పారిశుద్ధ్య పనులను హెల్త్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాల్లోని ఖాళీ స్థలాలు చెత్త తో నిండి ఉన్నాయన్నారు. దీని వలన ప్రక్కన ఇండ్ల వాళ్ళు ఇబ్బంది పడడమే కాకుండా అపరిశుభ్రంగా తయారు అవుతోందని అన్నారు. కావున ఆ స్థలం వారిని గుర్తించి జరిమానాలు విధించి శు భ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. మురుగునీటి కాలువలు లేని ప్రాంతాల్లో కాలువల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. తడి, పొడి చెత్త వేర్వేరు ఇస్తే కలిగే లాభాలను పద్మావతి పార్కులో ప్రజలకు వివరించారు. స్వఛ్ సర్వేక్షన్ లో తిరుపతి ని మొదటి స్థానంలో ఉంచేలా అందరూ సహకరించాలని ప్రజలను కోరారు. ప్రతి వీధిలోకి చెత్త వాహనం ఒక నిర్దిష్ట సమయంలో వెళ్లేలా రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డి.ఈ. మహేష్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

## తాతయ్యగుంట గంగజాతర ఏర్పాట్లు చక్కగా చేద్దాం.

### కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 3 పల్లె వెలుగు** తిరుపతి తాతయ్యగుంట గంగజాతరలో భక్తులకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కల్పించాల్సిన వసతులను చక్కగా చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరలో నగరపాలక సంస్థ చేయాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం నగరపాలక కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గంగజాతరకు వచ్చే భక్తులకు త్రాగునీరు అందించాలని, ఆలయ ప్రదేశాల్లో పడ్డ చెత్త ఎప్పటికప్పుడు తొలగించి, బ్లీచింగ్ చల్లి పరిశుభ్రంగా ఉంచాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. చెత్త ఎక్కడపడితే అక్కడ వేయనివ్వకుండా చెత్త కుండీలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లోని మార్గాల్లో వీధి దీపాలు వెలిగేలా చూసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ వారితో సమన్వయం చేసుకుని ప్రథమచికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు చేపట్టాలని ఫైర్ అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగ్ తదితరాల ఏర్పాట్లు చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఆయా విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, డిసిపి మహాపాత్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఏసిపి లు బాలాజి, మూర్తి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరిక ృష?, డ.ఈ.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.


## టెక్స్‌టైల్ పార్కును పనులు ప్రారంభానికి ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 3** ఎమ్మిగనూరు బనవాసి దగ్గర టెక్స్ టైల్ పార్క్ ను సిద్ధం చేయడానికి ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి ఫ్యాషన్ డిజైనర్ శ్రీమతి చంద్రికరామ్ ని నీలకంఠేశ్వర స్వామి దేవస్థానం దర్శనానికి వచ్చిన సందర్భంగా హెచ్ ఆర్ ఎఫ్ సి ఎ డి ఎం మాచా ని శివశంకర్ పూజలు జరించారు.ఇందులో 1 వార్డ్ ఇంచార్జ్ ఎం వి రాజు,టౌన్ బ్యాంకు వైస్ చైర్మన్ బండ నరసప్ప,కామర్తి మిన్నప్ప,ఈరన్న,జనసేన నవీన్ మరియు పూజారి రవి స్వామి పాల్గొన్నారు.

## వైసీపీ వైయస్సార్ పార్టీ నుండి టిడిపిలోకి

**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 3** నందవరం మండలం మాచాపురం గ్రామ వైసీపీ నాయకులు సుధాకర్ రెడ్డి, నాగరాజు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వరంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు కూటమి ప్రభుత్వ అభివ ృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇన్చార్జి కాసిం వలి, బడిశావ్ వలి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# అనకాపల్లి జిల్లాకు భారీ బల్క్ డ్రగ్స్ కంపెనీ




**రూ.5,000 కోట్లు పెట్టుబడులు పెట్టనున్న లారెన్ ల్యాబ్స్ లిమిటెడ్**

**7,500 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు**

**భూములు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధత**

**అమరావతి, చీఫ్ బ్యూరో ఏప్రిల్ 3 పల్లె వెలుగు** : అనకాపల్లి జిల్లా గోరపూడి గ్రామంలోని ఐపీ రాంబిల్లి ఫేజ్-2లో లారెస్ ల్యాబ్స్ సంస్థ బల్క్ డ్రగ్స్ పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చింది. లారెస్ ల్యాబ్స్ దాదాపు రూ. 5,000 కోట్లు ఇక్కడ పెట్టుబడిగా పెట్టనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 7,500 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి. ల్యారెస్ ల్యాబ్స్ ఇప్పటికే విశాఖ పరిసర ప్రాంతాల్లో 2007 నుంచి పెట్టుబడులు పెడుతూ వస్తోంది. ఇప్పటివరకు రూ.6,500 కోట్లతో తయారీ యూనిట్లు నెలకొల్పగా, 10 వేల మందికి ఉద్యోగాలు దక్కాయి. లారెస్ ల్యాబ్స్ సంస్థకు బెంగళూర్, హైదరాబాద్‌లో కూడా యూనిట్లు ఉన్నాయి. సంస్థ విస్తరణలో భాగంగా రాంబిల్లిలో పరిశ్రమలు పెడుతోంది. ఫర్మెంటేషన్, క్రాప్ సైన్స్ కెమికల్స్, గ్రీన్ కెమిస్ట్రీ వంటి స్పెషాలిటీ కెమికల్స్ ఉత్పత్తి చేయనుంది. ఏపీలో సంస్థ విస్తరణపై కొద్ది రోజులుగా రాష్ట్ర ప్రభుత్వంతో లారస్ ల్యాబ్స్ సంప్రదింపులు జరుపుతోంది. లారస్ ల్యాబ్స్ సీఈవో చావా సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ చావా నరసింహారావు ఈ రోజు సిఎం చంద్రబాబును సచివాలయంలో కలిశారు. భూకేటాయింపులు జరిపినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సంస్థ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తమ విధానమని చెప్పిన ముఖ్యమంత్రి... భూ కేటాయింపులతో పాటు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని... సాధ్యమైనంత త్వరగా క్షేత్ర స్థాయిలో పనులు ప్రారంభించాలని కోరారు. ఈ పరిశ్రమ ఏర్పాటు ద్వారా పెద్దఎత్తున యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.



# పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోండి.



**-వినియోగదారుల విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించండి**

**-విద్యుత్ సబ్ స్టేషన్ల స్థల సేకరణ ప్రతిపాదనలు సిద్ధం చేయండి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 04 . పల్లె వెలుగు ):**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా విస్త ృత ప్రచారం కల్పించి ప్రజలలో అవగాహన తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యుత్ అధికారులు, వెండర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కానారేన్స్ హాలులో పీఎం సూర్య ఘర్, కుసుమ్ పథక అమలుపై జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ వినియోగదారుల విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా విస్త ృత ప్రచారం నిర్వహించి ప్రజలలో అవగాహన తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 87,632 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు సూర్య ఘర్ సోలార్ ప్యానల్ కనెక్షన్ల కోసం పేర్లు నమోదు చేయించుకున్నారన్నారు. పీఎం సూర్య ఘర్ సంబంధించి ప్రతి నియోజకవర్గంలో పదివేల ఇళ్లపై సోలార్ ఫలకలు ఏర్పాటు చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించారని కేటాయించిన లక్ష్యాన్ని అధిగమించి లక్ష గ ృహాలకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికల సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక కిలో వాట్ యూనిట్ ఏర్పాటు చేసుకుంటే 30 వేలు, రెండు కిలో వాట్ లకు 60 వేలు, మూడు కిలోమీటర్ యూనిట్లకు 78 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. మిగిలిన మొత్తాన్ని బ్యాంకుల నుండి రుణం సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రతి ఇంటింటికి వెళ్లి వినియోగదారులకు వివరించేలా సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లను ఆదేశించాలని విద్యుత్ ఈఈ, డిఈలను కలెక్టర్ సూచించారు. సోలార్ ప్యానల్ నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్తును పవర్ గ్రిడ్ కు పంపించి గ్రిడ్ ద్వారా విద్యుత్ సరఫరా అందించే విషయాన్ని కూడ వినియోగదారులకు



స్పష్టంగా అర్థమయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. మండలాలో స్థానికంగా ఉన్న వెండర్లను గుర్తించి ఆయా ప్రాంతాలను కేటాయించాలని కలెక్టర్ సూచించారు. నమోదు చేసుకున్న వినియోగదారులకు ఆలస్యం లేకుండా త్వరితగతిన ఆమోదించి సోలార్ ప్యానల్ ఏర్పాటుకు వెండర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన ప్యానెల్ లను చెన్నై, బెంగళూరు, హైదరాబాదులో నుండి ముందుగానే తెప్పించుకోవాలని వెండర్లకు కలెక్టర్ సూచించారు.పీఎం కుసుం పథకం కింద జిల్లాలో 130 విద్యుత్ సబ్ స్టేషనులకు అవసరమైన స్థలాల సేకరణకు ప్రతిపాదనలు ఇవ్వాలని కలెక్టర్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. మిడుతూరు మండలం కడుమూరు గ్రామంలో 143 ఎకరాల స్థలాలను స్వాధీనం చేసుకోవాలన్నారు. అలాగే కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లకు గుర్తించిన మూడువేల ఎకరాలను కూడా విద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాటుకు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సుధాకర్ కుమార్, ఈఈ టెక్నికల్ నాగేశ్వరరావు, నంద్యాల ఈఈ శ్రీనివాసులరెడ్డి, డోను ఈ ఈ కమలాకర్ రావు, ఎల్డిఎం రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి.

**నూతన పరిజ్ఞానంతో విద్యార్థులకు విద్యాబోధన.**

**కష్టపడే వారికి ఏలాంటి వ్యాధులు దరి చేరవు.**

**హాస్టల్లు ఇల్లు లాంటివి.**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3 పల్లె వెలుగు**

విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటూనే చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలని, జిల్లాలో నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన అందించడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం తాడ్వాయి మండలంలోని ప్రభుత్వ గిరిజన అశ్రమ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా , గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, సందర్శించారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యా బోధన చేస్తున్న విద్యార్థిని విద్యార్థులు తమ తమ హాస్టల్ లను ఇల్లు లాగా చూసుకుంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కష్టపడే ప్రతి వ్యక్తికి ఎలాంటి వ్యాధులు సోకవని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేస్తూ ధరుడ్యాం పెంపొందించుకోవాలని సూచించారు. గత కొద్ది నెలల క్రితం పలు కంపెనీల సహకారంతో పాఠశాలలోని విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా విద్యా బోధన చేయడానికి అవకాశాలను మెరుగుపరచడం జరిగిందని, రానున్న రోజులలో ఆశ్రమ పాఠశాలలో సైతం కంప్యూటర్ ద్వారా నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన చేయడం జరుగుతుందని అన్నారు. పట్టణ ప్రాంతాల్లోని విద్యార్థులకు త్వరగా తిన ఇంగ్లీష్ రావడానికి కంప్యూటర్లు ఎంతగానో దోహదపడుతున్నాయని, ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సైతం సులభతరంగా ఇంగ్లీష్ నేర్చుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ములుగు మండలం జగ్గన్నపేట, తాడువాయి మండలంలోని ఆశ్రమ కళాశాలలకు అధికారికంగా అనుమతి వచ్చిందని, చిన్నతనం నుండే కంప్యూటర్ ధ్యానం నేర్చుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరికి ఎంత జ్ఞానం ఉన్నప్పటికీ ఇంగ్లీష్, కంప్యూటర్ జ్ఞానం లేని పక్షంలో అంత వ ృథా అవుతుందని, రానున్న రోజులలో స్వఛరేద సంస్థల సహకారంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో ఎంత ఎత్తు ఎదిగిన ఒదిగి ఉండాలని, పదిమందికి సహాయం చేసేలా, మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు, ఇతరులు గౌరవించే విధంగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు పెంపొందించే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు క ృషి చేయాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలకు చేరుకున్న మంత్రికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం 15 కంప్యూటర్లు కలిగి ఉన్న ల్యాబ్ ను ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుహాసిని, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ నాయకులను అరెస్ట్ చేయడం సరి కాదు .

**ఏబీవీపీ ములుగు జిల్లా కన్వీనర్ మేడు దులలి మమన్**

**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 4 పల్లె వెలుగు** ప్రజాపాలనలో ముందస్తు అరెస్టులు,చలో హెచ్ సి యు కార్యక్రమానికి తరలిన విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టులు. ఖండిస్తున్నాము ఉదయం 4:00 గంటల సమయంలో విద్యార్థి నాయకులు ముందస్తు అరెస్ట్ !! హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ ( హెచ్ సి యు ) భూములను కాపాడేందుకు పోరాడుతున్న విద్యార్థులను ముందస్తుగా అరెస్టు చేయడం దేనికి సంకేతం ఇది విద్యార్థి హక్కులపై దాడి! ఇది అధికార దుర్వినియోగం! క్యాంపస్‌లో 400 ఎకరాల భూమిని ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉంది. అధికార బలంతో,అక్రమ అరెస్టులతో, ప్రక ృతిని నాశనం చేయాలని చూస్తే ఊరుకునే పరిస్థితి లేదు,

**విద్యార్థులపై దమనకాండ ఆపాలి!**

**హెచ్ సి యు భూములను రక్షించాలి!** విద్యార్థుల గొంతును నొక్కాలని చూస్తే, తెలంగాణలో ఆత్మగౌరవ ఉద్యమం మరింత మిన్నంటుతుంది! రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువత ఏకమై ప్రభుత్వంపై ప్రతిఘటన తప్పదు అని మేడుదుల మమన్ పోరిక జస్వంత్ ,సాయిరాం ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# ఉరుములు,మెరుపులు.కూడిన వర్షం



**ఆత్మకూరు ఏప్రిల్ 03 పల్లె వెలుగు ,** ఆత్మకూరు పట్టణ పరిసర ప్రాంతాలలో నిన్నటి దాక 40 డిగ్రీల ఉషో?గ్రతతో ఉక్కిరిబిక్కిరైనా ప్రజలు ఒక్కసారిగా ఎడతెరిపి లేకుండా ఉరుములు మెరుపులు కూడిన వర్షం పడడంతో పట్టణ వాసులు ఉపశమనం పొందారు, అయితే గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి చేతికి వచ్చిన పంట నేలమట్టం కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,

## భారీ వర్షానికి కూలిన షాపింగ్ మాల్ గోడ.... తప్పిన పెను ప్రమాదం



**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 3 పల్లె వెలుగు** అనంతపురం పట్టణం లోని కళ్యాణదుర్గం రోడ్ లో కొత్త గా నిర్మిస్తున్నా ఓ షాపింగ్ మాల్ గోడా గురువారం కురిసిన వర్షానికి నేల మట్టమైంది. ఆ సమయానికి ఎవ్వరు లేకపోవడం తో ప్రాణ పాయం తప్పింది. ద్వాంసమైనా గోడ శిదిలా లను రోడ్ పై అడ్డు గా పడి ఉండడం తో జేసీబీ ల తో తొలిగించారు.

## గుర్తు తెలియని మనిషి మృతి



**గుంతకల్ అనంతపురం జిల్లా ఏప్రిల్ 3 పల్లె వెలుగు** జాతస్తే మరణం ధ్రువం అన్నట్లు ప్రతి మనిషి చావక తప్పదు కానీ ఎప్పుడు? ఎక్కడ? అనేది చెప్పలేం. అసలు భూమి మీద

**చావనేదే లేకపోతే?**

**జీవితానికి అర్థం అనేదే లేదు.** గుంతకల్ పాత బస్టాండ్ దగ్గర గుర్తు తెలియని మనిషి గురువారం మ ృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం బస్టాండ్ వద్ద అనాధ వ్యక్తి మ ృతి చెందినట్లు సమాచారం తెలుసుకొన్నారు. అదే సమయం లో "ఆ నలుగురు "సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల, వెంకటేష్, వచ్చి,అనాధ శావానికి అంతిమ సంస్కారాలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. దీనితో పట్టణ ప్రజలు,'ఆ నలుగురు 'సేవ సమితి సభ్యు లను కొనియాడారు. పూజలు, పునస్కారాలు ఎన్ని చేసినా'మానవ సేవ' అనేది మరచి పో కూడదు. మానవ సేవయే, మాధవ సేవ ఇది నిజం

## వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లు ను వెతిరేకస్తూ ర్యాలీ




అనంతపురం నగరం లో గురువారం యూ. జె.ఏ. సి. ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ని తీవ్రగా వెతిరేకిస్తున్నామన్నారు . ఇది భారత సంవిధానానికి వెతిరేకమైనా పని ఆరోపించారు. కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఫయాజ్ బాషా మొదలైనవారు పాల్గొన్నారు

## అనంత లో అకాల వర్షం..వీధులు జలమయం



**అనంతపురం ఏప్రిల్ 3 పల్లె వెలుగు** అనంతపురం లోని ఆర్.టీ. సీ. బస్టాండ్, సప్తగిరి సర్కిల్, అశోక్ నగర్, హౌసింగ్ బోర్డు తదితర ప్రాంతాలలో గురువారం కురిసిన కుండపోత వర్షానికి వీధులు జలమమాయ్యాయి. సాయంత్రం 5.30 గంటల ప్రాంతం లో మొదలైన వర్షం గంట పాటు కుండపోతగా కురియడం తో ప్రధాన రహదారులు ల పాటు చిన్న చిన్న సందులు వర్షం నీటి తో నిండిపోయాయి. ఒక వైపు ఆఫీసులు వదిలే టైం, మరో వైపు చిత్తడి నేల పాద చారుల ఇబ్బందులు. చెప్పేకి లేదు అనంత వాసుల కష్టాలు.

**సన్న బియ్యం కార్యక్రమాన్ని చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకత ధన్యవాదాలు తెలిపిన ఇందిరమ్మ కమిటీ నెంబర్ జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య**



**వెల్దండ ఏప్రిల్ 03** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కొరకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికిరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారికి నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి గారికి కల్వకుర్తి శాసనసభ్యులు గౌరవ కసిరెడ్డి నారాయణరెడ్డి గారికి మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజలకు అప్పన్న హస్తం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పేద ప్రజల్లో ఆనందాన్ని చూస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఇందిరమ్మ కమిటీ నెంబర్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కొయ్యల పుల్లయ్య

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com